



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY





సంపుటి 11 | సంచిక 23 | కర్నూలు | ఆదివారం 01-03-2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## పాకిస్థాన్-అఫ్గానిస్థాన్‌లు దాడుల్లో వందకు పైగా మృతి!



ఈసారి మృతుల సంఖ్య భారీగా ఉన్నట్లు తెలుస్తోంది.

55 మంది పాకిస్థానీ సైనికులను మట్టుబెట్టినట్లు తాలిబన్లు ప్రకటించగా, 133 మంది తాలిబన్లను హతమార్చినట్లు పాక్ సైన్యం వెల్లడించింది.

ఈసారి మృతుల సంఖ్య భారీగా ఉన్నట్లు తెలుస్తోంది. 55 మంది పాకిస్థానీ సైనికులను మట్టుబెట్టినట్లు తాలిబన్లు ప్రకటించగా, 133 మంది తాలిబన్లను హతమార్చినట్లు మిగతా 2లో

## ఇండియాతో బంధం ఎంతో ప్రత్యేకం



ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయోల్ పర్యటన ముగిసింది.

ఆ దేశంలో ఘనంగా అతిథ్యం స్వీకరించడంతో పాటు రెండు దేశాలు కీలకమైన పలు ఒప్పందాలు చేసుకున్నాయి

ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయోల్ పర్యటన ముగిసింది. ఆ దేశంలో ఘనంగా అతిథ్యం స్వీకరించడంతో పాటు రెండు దేశాలు కీలకమైన పలు ఒప్పందాలు చేసుకున్నాయి. మిగతా 2లో

## పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ యుద్ధం.. సీన్‌లోకి ఎంటరైన ఇరాన్



ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ రెండు దేశాల మధ్య చర్చలు సులభతరం చేయడానికి, రెండు దేశాల మధ్య అవగాహన మరియు సహకారం పెంపొందించడానికి అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి ఎక్స్ పోస్ట్ ద్వారా తెలిపారు.

పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య యుద్ధం మొదలైంది. పాకిస్థాన్ రక్షణ మంత్రి తాలిబన్ దేశంపై యుద్ధాన్ని అధికారికంగా ప్రకటించారు. ఇరు దేశాలు ఒకదానిపై మరొకటి దాడుల పాల్పడుతున్నాయి. మిగతా 2లో

## రూ. 329కే కిలో నెయ్యి ఎలా వస్తుంది?



- కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారి ప్రసాదం తయారీలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాలపై బీజేపీ శాసనమండలి పక్ష నేత సోము వీర్రాజు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
- ఇంట్లో వాడే నాణ్యమైన నెయ్యి కిలో రూ.2 వేలు పలుకుతోందన్న వీర్రాజు
- తక్కువ ధరకు నాణ్యమైన నెయ్యి రాదని వ్యాఖ్య
- నెయ్యి విషయంలో డ్రామాలు ఆడితే దేవుడు క్షమించడని హెచ్చరిక

కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారి ప్రసాదం తయారీలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాలపై బీజేపీ శాసనమండలి పక్ష నేత మిగతా 2లో

## అన్నదాత సుఖీభవపై

# విమర్శలు తగవు

మార్చి 5న జరగనున్న కుమారుడి వివాహానికి ఆహ్వానించిన భట్టివిక్రమార్క

అంతకుముందు, కనకదుర్గమ్మను దర్శించుకున్న భట్టివిక్రమార్క

ఏపీ అసెంబ్లీ లో వ్యవసాయంపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, తాము ప్రవేశపెట్టిన 'అన్నదాత సుఖీభవ' పథకం పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను సీఎం చంద్రబాబు నాయుడు తిప్పికొట్టారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాం లో వ్యవసాయ రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, వారి ప్రజా వ్యతిరేక విధానాల వల్లే రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు పెరిగాయని ముఖ్యమంత్రి విమర్శించారు.

అప్పట్లో రైతులను పట్టించుకోని వారు ఇప్పుడు విమర్శలు చేయడం హాస్యాస్పదమని మండిపడ్డారు.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, గత బకాయిలను తీరుస్తూనే అన్నదాతకు అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అత్యాధునిక సాంకేతికతను జోడించబోతున్నట్లు సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటించారు.

రైతులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని, దీనివల్ల సాగు ఖర్చులు తగ్గి దిగుబడి పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

### ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు

### ఆకస్మిక తనిఖీలకు వెళ్తారా?.. నేనే వెళ్లనా..?

### రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం

### సాగు ఖర్చులు తగ్గి దిగుబడి పెరుగుతుంది



ముఖ్యంగా రాయలసీమలో హార్టికల్చర్‌ను (ఉద్యానవన సాగు) పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని, దేశంలోనే ఎక్కువ పండ్ల సాగు జరిగే రాష్ట్రంగా ఏపీ రికార్డు సృష్టించిందని సీఎం సభకు గుర్తు చేశారు.

ఏపీ అసెంబ్లీ లో వ్యవసాయంపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, తాము ప్రవేశపెట్టిన 'అన్నదాత సుఖీభవ' పథకం పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను సీఎం చంద్రబాబు నాయుడు తిప్పికొట్టారు. గత వైసీపీ ప్రభుత్వ హయాం లో వ్యవసాయ రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, వారి ప్రజా వ్యతిరేక విధానాల వల్లే రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు మిగతా 2లో

## చంద్రబాబు శిక్ష అనుభవించే కాలం దగ్గరపడింది



- కుట్రలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు: లక్ష్మీపార్వతి
- దేవుడిపై చంద్రబాబుకు నమ్మకం లేదని విమర్శ
- లడ్డూలో కల్తీ నెయ్యి వెనుక హెరిటేజ్ హస్తం ఉందని ఆరోపణ
- ఎలా ముంచావో అందరికి తెలుసు.. హెరిటేజ్ బాగోతాన్ని బయటపెట్టిన లక్ష్మి పార్వతి

ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబు 'కుట్రలకు కేరాఫ్ అడ్రస్' అని ఆమె అభివర్ణించారు. నిస్సిగ్గు రాజకీయాలకు ఆయన కేరాఫ్ అడ్రస్ అని, చేసిన పాపాలకు శిక్ష అనుభవించే కాలం మిగతా 2లో

## ఆరోగ్యంపై ఆందోళన అనవసరం

# రొటీన్ చెకప్‌లో భాగంగా ఆస్పత్రికి వచ్చా

### నేను ఆరోగ్యంగానే ఉన్నా: బొత్స

బొత్సకు బ్రెయిన్ స్ట్రోక్ అంటూ ప్రచారం

తాను ఆరోగ్యంగా ఉన్నానన్న బొత్స

రొటీన్ చెకప్ కోసం ఆసుపత్రికి వచ్చానని వెల్లడి

తాను ఆరోగ్యంగానే ఉన్నానని వైసీపీ సీనియర్ నేత, శాసనమండలిలో విపక్ష నేత బొత్స నారాయణ తెలిపారు. తన ఆరోగ్యం గురించి ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.



తాను ఆరోగ్యంగానే ఉన్నానని వైసీపీ సీనియర్ నేత, శాసనమండలిలో విపక్ష నేత బొత్స నారాయణ తెలిపారు. తన ఆరోగ్యం గురించి ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. రొటీన్ హెల్త్ చెకప్ లో భాగంగానే తాను ఆసుపత్రికి వచ్చానని వెల్లడించారు. మిగతా 2లో

## బంధం బలోపేతం



రెండు దేశాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం

త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూతో భారత ప్రధాని మోదీ భేటీ

కీలక రంగాల్లో కలిసికట్టుగా పని చేయాలని తీర్మానం

భారత్, ఇజ్రాయెల్ మధ్య 17 ఒప్పందాలపై సంతకాలు

జెరూసలేం: భారత్, ఇజ్రాయెల్ దేశాలు కాల పరీక్షకు నిలిచిన తమ అనుబంధాన్ని ప్రత్యేక వ్యూహాత్మక మిగతా 2లో

## సభను అడ్డుకోవడం

# ప్రజాస్వామ్యానికి మంచిది కాదు

### వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత వినియోగం

మండలి చైర్మన్ పదవిపై తమకు అపారమైన గౌరవం ఉందన్న మంత్రి అచ్చెన్నాయుడు

తిరుమల లడ్డూ అంశంపై కూటమి సభ్యులందరూ చర్చకు సిద్ధం

ఆరోపణలు కాదు...ఆధారాలతో చర్చకు రండి, ఎన్ని రోజులైనా ప్రభుత్వం రెడీ

సభా గౌరవం కాపాడాలి...అడ్డంకులు వద్దు

వైసీపీ సభ్యుల తీరుపై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం



ఏపీ శాసన మండలిలో ఇటీవలి పరిణామాలపై వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందించారు. శాసన మండలి చైర్మన్ పదవిపై కూటమి సభ్యులకు అపారమైన గౌరవం ఉందని స్పష్టం చేస్తూనే, మిగతా 2లో

## చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకులు సౌందర్ రాజన్ కన్నుమూతపై వైయస్ జగన్ సంతాపం



- తెలంగాణలో ప్రసిద్ధి చెందిన చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సౌందర్ రాజన్ (90) గారు కన్నుమూయడం పట్ల మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ సంతాపం వ్యక్తం చేశారు.
- దశాబ్దాల పాటు చిలుకూరు బాలాజీ స్వామివారి సేవలో అంకితభావంతో పనిచేసిన సౌందర్ రాజన్ గారు భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టిన గొప్ప ఆధ్యాత్మిక వేత్తగా గుర్తింపు పొందారని వైయస్ జగన్ పేర్కొన్నారు. మిగతా 2లో

## వర్సిటీల్లో 'మ్యాన్‌పవర్ ఆడిట్'.. 30 రోజుల్లో

# అక్రమ నియామకాలపై వేటు

ఏయూను తిరిగి టాప్-10 ర్యాంకుల్లోకి తీసుకురావడమే లక్ష్యం

రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో మ్యాన్‌పవర్ ఆడిట్‌కు ప్రభుత్వం ఆదేశం

30 రోజుల్లో ఆడిట్ పూర్తిచేసి అక్రమ నియామకాలపై చర్యలు తీసుకుంటాం

ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి అవకతవకలపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని (ఏయూ) పూర్తిగా పార్టీ కార్యాలయంగా మార్చేశారని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆరోపణలు చేశారు.

రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో గత ఐదేళ్లలో జరిగిన అక్రమ నియామకాలపై ప్రత్యేకంగా 'మ్యాన్‌పవర్ ఆడిట్' నిర్వహిస్తామని, 30 రోజుల్లో నివేదిక తెప్పించుకుని అనర్హులపై వేటు వేస్తామని ఆయన స్పష్టం చేశారు.

శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో విశాఖపట్నం ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్.. ఏయూలో గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై ని చర్యలు తీసుకోవాలని కోరారు.

కాంట్రాక్ట్, రోజువారీ వేతన సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు.

### వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 943 రకాల సేవలు: మంత్రి లోకేశ్

### వర్సిటీలను వైసీపీ కార్యాలయాలుగా మార్చేశారు

### దేవాన్ష్‌ను ఇప్పటినుంచే ట్యూన్ చేస్తున్నా

### వ్యవసాయం తర్వాత అత్యధిక మంది చేనేత రంగంపై ఆధారపడ్డారు

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని (ఏయూ) పూర్తిగా పార్టీ కార్యాలయంగా మార్చేశారని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో గత ఐదేళ్లలో మిగతా 2లో

'మ్యాన్‌పవర్ ఆడిట్' నిర్వహిస్తామని, 30 రోజుల్లో నివేదిక తెప్పించుకుని అనర్హులపై వేటు వేస్తామని ఆయన స్పష్టం చేశారు.



## శాసనమండలిలో సోము వీర్రాజుగారిపై దాడి - ప్రజాస్వామ్యంపై దాడి



- మాజీ ముఖ్యమంత్రి జగన్ క్షమాపణ చెప్పాలి
- యస్. విష్ణువర్ధన్ రెడ్డి బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు
- ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సాక్షిగా గురువారం జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరం.
- ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సాక్షిగా బిజెపి పక్ష నేత, అత్యంత అనుభవజ్ఞులైన రాజకీయ వేత్త సోము వీర్రాజు గారిపై వైసీపీ ఎమ్మెల్సీలు భౌతిక దాడికి ప్రయత్నించడం అత్యంత హేయమైన చర్య. మిగతా 2లో

## పాకిస్థాన్-అఫ్గానిస్థాన్‌లు దాడుల్లో వందకు పైగా మృతి!

పాక్ సైన్యం వెల్లడించింది.తమవైపు కేవలం ఇద్దరు మాత్రమే మృతిచెందారని ముగ్గురు గాయపడ్డారని పాక్ తెలిపింది. ఈ క్రమంలోనే పాకిస్థాన్ కీలక ప్రకటన చేసింది. అఫ్గాన్ పై బహిరంగ యుద్ధం ప్రారంభించినట్లు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు.పాకిస్థాన్ మరియు అఫ్గానిస్థాన్ దేశాల మధ్య సరిహద్దు వివాదం ముదిరి పాకాన పడింది. శుక్రవారం తెల్లవారుజామున పాక్ వైమానిక దళాలు అఫ్గాన్ భూభాగంపై దాడులకు దిగడంతో ఇరు దేశాల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి.తమ గగనతలంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్థాన్‌కు చెందిన ఫీ-16 ఫైటర్ జెట్‌ను కూల్చివేసినట్లు అఫ్గాన్ మీడియా ప్రతినిధులు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. దీనికి సంబంధించి ఒక విమానం మంటల్లో కాలిపోతున్న దృశ్యాలు ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అయ్యాయి. నిజనిర్ధారణ : ఈ వీడియోపై జాతీయ మీడియా సంస్థలు పరిశీలన జరపగా, ఇది ఫేక్ వీడియో అని తేలింది. వీడియోలో కనిపిస్తున్న విమాన నమూనాకు, అసలైన ఫీ-16 జెట్‌కు ఏమాత్రం పోలిక లేదని రక్షణ నిపుణులు స్పష్టం చేశారు. ఇప్పటివరకు అఫ్గాన్ ప్రభుత్వం కానీ, పాక్ ప్రభుత్వం కానీ అధికారికంగా దీనిని ధృవీకరించలేదు.

## ఇండియాతో బంధం ఎంతో ప్రత్యేకం

ఇదిలా ఉండగా ఆ దేశ ప్రధాన మంత్రి బెంజిమిన్ నెతన్యాహు ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. భారత్‌తో తనకు వ్యక్తిగతంగా ఎంతో కనెక్టివిటీ ఉందని తెలిపారు. తన వైఫ్ సారా నెతన్యాహుని మెదటి సారి కలిసింది ఇండియన్ రెస్టారెంట్‌లోనే అని తెలిపారు.భారత్ -ఇజ్రాయెల్ మైత్రి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ద్వైపాక్షిక సంబంధాల పరంగా కాకుండా వ్యక్తిగతంగానూ భారత్ అంటే ఇజ్రాయెల్‌కు ఎంతో అభిమానం. ప్రపంచంలో చాలా దేశాలు యూదులపై దాడులు చేస్తున్న సమయంలో ఇండియా వారికి అండగా నిలిచింది. అందుకు భారత్‌తో ఇజ్రాయిలీలకు ఆత్మీయ అనుబంధం. ఇదిలా ఉండగా ఆ దేశ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహుకు వ్యక్తిగతంగానూ భారత్ తనకు ఎంతో ప్రత్యేకమని తెలిపారు.ఆయన మాట్లాడుతూ" నాకు వ్యక్తిగతంగా భారత్ ఎంతో ప్రత్యేకం. నా మెదటి,లేదా రెండవ సారి నా వైఫ్ సారాను ఇండియన్ రెస్టారెంట్‌లోనూ కలిసాను. ఆఫుడ్ మాత్రమే కాదు. ఆ డేట్ ఎంతో అద్భుతంగా సాగింది." అన్నారు. ఆ రెస్టారెంట్‌ను రీనా పుష్కర్నా అనే భారతీయురాలు నడిపిస్తుంది. ఆమె కర్రీ క్వీన్‌గా ఎంతో ఫేమస్ అన్నారు. భారతీయ వంటకాలను ఇజ్రాయెల్‌కు పరిచయం చేసిన ఘనత తనకే దక్కుతుందన్నారు.భారత్-ఇజ్రాయెల్ మధ్య సాంస్కృతిక రాయభారిగా తను పనిచేస్తుందన్నారు. గతంలో భారత ప్రధాని మోదీ ఇజ్రాయెల్ వచ్చినప్పుడు ఆ రెస్టారెంట్‌లోనూ విందు ఇచ్చామని భోజనం అద్భుతమని మోదీ ప్రశంసించారని తెలిపారు. ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లిన మోదీకి ఇజ్రాయెల్‌లో ఘన స్వాగతం లభించింది.

## పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ యుద్ధం.. సీన్‌లోకి ఎంటరైన ఇరాన్

తాజాగా 133 మంది ఆఫ్ఘన్ తాలిబన్ కార్యకర్తలను హతమార్చినట్టు పాకిస్థాన్ తెలిపింది. తమ ఆర్మీ దాడిలో 133 మంది మరణించగా మరో 200 మంది తాలిబన్లు గాయపడ్డారని పేర్కొంది. అంతే కాకుండా ఆఫ్ఘనిస్థాన్ తాలిబన్ పోస్టులను ధ్వంసం చేసినట్టు పాక్ తెలిపింది. మరోవైపు పాకిస్థాన్ విమానాలను కూల్చివేసినట్టు ఆఫ్ఘనిస్థాన్ పేర్కొంది.తాలిబన్ దళాలు 19 చెక్ పోస్టులను స్వాధీనం చేసున్నాయని ప్రకటించింది. 55మంది పాకిస్థానీ సైనికులను హతమార్చారని తెలిపింది. ఇక రెండు దేశాల మధ్య యుద్ధం జరుగుతుంటే సీన్ లోకి ఇరాన్ ఎంట్రీ ఇచ్చింది. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ రెండు దేశాల మధ్య చర్చలు సులభతరం చేయడానికి, రెండు దేశాల మధ్య అవగాహన మరియు సహకారం పెంపొందించడానికి అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి ఎక్స్ పోస్ట్ ద్వారా తెలిపారు.

## రూ. 329కే కిలో నెయ్యి ఎలా వస్తుంది?

సోము వీర్రాజు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడిన ఆయన, తక్కువ ధరకు నాణ్యమైన నెయ్యి రావడం అసాధ్యమని, ఇది భక్తుల మనోభావాలతో ఆడుకోవడమేనని మండిపడ్డారు.సాధారణంగా మనం ఇంట్లో వాడే నాణ్యమైన నెయ్యి కిలో రూ. 2 వేలు పలుకుతుంటే, కోట్లాది మంది ఆరాధించే వేంకటేశ్వరస్వామి ప్రసాదం కోసం రూ.329కే నెయ్యి ఎలా కొంటారని సోము వీర్రాజు నిలదీశారు. "రూ. 329కి నెయ్యి కొన్న వారు, ఇప్పుడు రూ. 658కి కొంటారా అని వితండవాదం చేస్తున్నారు. తక్కువ ధరకే ఆవు నెయ్యి వస్తుందంటూ డ్రామాలు ఆడితే దేవుడు కూడా క్షమించడు" అని హెచ్చరించారు. లడ్డూ ప్రసాదం విషయంలో రాజీ పడకూడదని, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సభలో ప్రజా సమస్యలపై చర్చ జరగడం లేదన్న ఆవేదనతోనే తాను చైర్మన్‌ను కలవడానికి వెళ్లానని, అయితే తనపై దాడికి ఉసిగొల్పడం దారుణమని వీర్రాజు ఆవేదన వ్యక్తం చేశారు. "లక్షన్నరకు పైగా జీతం తీసుకుంటూ సభలో ప్రజల పక్షాన ప్రశ్నించే అవకాశం లేకపోతే బాధగా ఉంటుంది. ప్రశ్నలు వాయిదా వేయవద్దని కోరడానికి వెళితే అడ్డుకోవడం ఎంతవరకు సబబు?" అని ప్రశ్నించారు. సభలో ప్రశ్నల సమయంలో ప్రతిపక్షానికి 20 నిమిషాల సమయం ఇచ్చి, సమాధానం చెప్పాల్సిన మంత్రికి కేవలం 7 నిమిషాలే ఇవ్వడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఇది ప్రశ్నలా కాకుండా ప్రసంగంలా సాగుతోందని ఎద్దేవా చేశారు.

## చంద్రబాబు శిక్ష అనుభవించే కాలం దగ్గరపడింది

దగ్గరపడిందని మండిపడ్డారు.తిరుమల లడ్డూ వివాదంపై స్పందిస్తూ... దేవుడిపై నమ్మకం లేని చంద్రబాబు, రాజకీయ లబ్ధి కోసమే ప్రసాదాన్ని వివాదాల్లోకి నెట్టారని ఆరోపించారు. లడ్డూలో కల్తీ నెయ్యి వెనుక హెరిటేజ్ హస్తం ఉందని తేలింది అని సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ అవసరాల కోసం ఎన్టీఆర్ కుటుంబాన్ని వాడుకుని వదిలేశారని, చివరకు మోదీ, కాంగ్రెస్ నాయకత్వాలను కూడా తన స్వార్థం కోసం వాడుకున్నారని విమర్శించారు.లక్షల కోట్లు సంపాదించాలనే లక్ష్యం తప్ప చంద్రబాబుకు ప్రజా శ్రేయస్సు పట్టదని, రాయలసీమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆ ప్రాంతానికి వెన్నుపోటు పొడిచారని ధ్వజమెత్తారు. జగన్, వైవీ సుబ్బారెడ్డి కుటుంబాలపై చేస్తున్న వ్యక్తిగత ఆరోపణలు ఆయన నీచ రాజకీయాలకు పరాకాష్ఠ అని లక్ష్మీపార్వతి దుయ్యబట్టారు.కుట్రలకు కేంద్రం, పాపాలకు కేంద్ర బిందువు చంద్రబాబు అంటూ వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి మండిపడ్డారు. శుక్రవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నిస్సిగ్గు రాజకీయాలు చంద్రబాబుకే చెల్లు అని దుయ్యబట్టారు. "చేసిన పాపాలు పండాయి.. ఇక శిక్ష అనుభవించటమే తరువాయి.. చంద్రబాబుకు దేవునిపై ఏమాత్రం భక్తి లేదు. దేవుడ్ని నమ్మనని 1995లోనే చంద్రబాబు అన్నారు. అలాంటి వ్యక్తి కాబట్టే తిరుమల లడ్డూ ప్రసాదంపై అనుచిత వ్యాఖ్యలు చేశారు" అని లక్ష్మీపార్వతి గుర్తు చేశారు."వైఎస్ జగన్ మీద దారుణమైన విమర్శలు చేశారు. దొంగదారిలో ఎన్నికల్లో గెలిచిన వ్యక్తి చంద్రబాబు. చంద్రబాబు జీవితం అంతా అత్యంత వివాదాస్పదమే. యూనివర్సిటీలో కూడా రెడ్డి, కమ్మల మధ్య గొడవలు పెట్టారు. తన అవసరాలకు ఎవర్నయినా, ఎలాగైనా వాడతారు. ఒక్కో ఎలక్షన్‌కు ఒక్కో పార్టీని వాడుకుంటున్నారు. మోదీని తీవ్రంగా విమర్శలు చేసి మళ్లీ ఆయన చెంతకే చేరారు. కాంగ్రెస్‌ని విమర్శలు చేసి మళ్లీ అదే పార్టీకి చేరారు.అతి పేదరికంలో పుట్టిన చంద్రబాబుకు డబ్బు మీద విపరీతమైన ఆశ ఉంది. లక్షల కోట్లు సంపాదించాలనే లక్ష్యం తప్ప ప్రజలకు మేలు చేసే ఉద్దేశం లేదు. ఏ మమకారం లేని చంద్రబాబు తన భార్యను కూడా రాజకీయాలకు వాడుకున్నారు. చంద్రబాబు ఆరు లక్షల కోట్లు సంపాదించారు. ఎన్నిసార్లు సీఎం అయినా ఏపీకి ఒక్క ప్రాజెక్టు అయినా తెచ్చారా?ఎవరో తెచ్చిన ప్రాజెక్టును తానే తెచ్చానని గొప్పగా చెప్పుకుంటారు. క్రెడిట్ చోరీలో చంద్రబాబు నిష్ణాతులు.

## చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకులు సౌందర్ రాజన్ కన్నుమూతపై వైయస్ జగన్ సంతాపం

తెలంగాణలో ప్రసిద్ధి చెందిన చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సౌందర్ రాజన్ (90) గారు కన్నుమూయడం పట్ల మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ సంతాపం వ్యక్తం చేశారు.దశాబ్దాల పాటు చిలుకూరు బాలాజీ స్వామివారి సేవలో అంకితభావంతో పనిచేసిన సౌందర్ రాజన్ గారు భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టిన గొప్ప ఆధ్యాత్మిక వేత్తగా గుర్తింపు పొందారని వైయస్ జగన్ పేర్కొన్నారు. సంప్రదాయాలను కాపాడుతూ ఆలయ పరిపాలనలోనూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందించడంలోనూ ఆయన విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు.వారి మరణం ఆధ్యాత్మిక రంగానికి తీరని లోటని పేర్కొన్న వైయస్ జగన్, సౌందర్ రాజన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకులు సౌందర్ రాజన్ మృతిపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. సౌందర్ రాజన్ దశాబ్దాల పాటు చిలుకూరు బాలాజీ సేవలో అంకితభావంతో పనిచేశారని.. భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టిన గొప్ప ఆధ్యాత్మిక వేత్త అంటూ వైఎస్ జగన్ పేర్కొన్నారు.సంప్రదాయాలను కాపాడుతూ ఆలయ పరిపాలనలోనూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందించడంలోనూ ఆయన విశిష్ట పాత్ర పోషించారన్న వైఎస్ జగన్.. సౌందరరాజన్ మృతి ఆధ్యాత్మిక రంగానికి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి.. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుకుంటున్నానని వైఎస్ జగన్ అన్నారు.

## తెలంగాణ ఉద్యోగులకు 'భారీ' ఊరట.. రూ. 745 కోట్ల బకాయిలు విడుదల చేసిన ప్రభుత్వం!

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రూ. 745 కోట్ల నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఈ రోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకుని బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అధికారులు చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేశారు.ఉద్యోగ సంఘాలతో గతంలో జరిపిన చర్చల సందర్భంగా.. పెండింగ్ బకాయిలను విడతల వారీగా క్లియర్ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతలో భాగంగా ఈ భారీ మొత్తాన్ని కేటాయించింది. జీతాలు, పెన్షన్లు మరియు ఇతర అలవెన్సుల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు ఈ నిర్ణయంతో పెద్ద ఉపశమనం లభించినట్లయింది.స్థానిక సంస్థల బలోపేతానికి కూడా ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రూ.389 కోట్ల నిధులను విడుదల చేసింది. దీనివల్ల గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ మరియు ఇతర అత్యవసర పనులకు మార్గం సుగమం కానుంది.

# అన్నదాత సుఖీభవపై విమర్శలు తగవు

పెరిగాయని ముఖ్యమంత్రి విమర్శించారు. అప్పట్లో రైతులను పట్టించుకోని వారు ఇప్పుడు విమర్శలు చేయడం హాస్యాస్పదమని మండిపడ్డారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, గత బకాయిలను తీరుస్తూనే అన్నదాతకు అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు.వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అత్యాధునిక సాంకేతికతను జోడించబోతున్నట్లు సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటించారు. రైతులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని, దీనివల్ల సాగు ఖర్చులు తగ్గి దిగుబడి పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా రాయలసీమలో హార్టికల్చర్‌ను (ఉద్యానవన సాగు) పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని, దేశంలోనే ఎక్కువ పండ్ల సాగు జరిగే రాష్ట్రంగా ఏపీ రికార్డు సృష్టించిందని సీఎం సభకు గుర్తు చేశారు. అలాగే ప్రకృతి సేద్యాన్ని రాబోయే రోజుల్లో 50 లక్షల ఎకరాలకు విస్తరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకోసం వ్యవసాయ యాంత్రీకరణను మరింత పెంచుతున్నామని వివరించారు.రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దీనివల్ల రైతులకు తమ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. భూగర్భ జలాలు పెంచేందుకు నీటి సంరక్షణ చర్యలు తీసుకుంటున్నామని, అలాగే ఆక్వా సాగును కూడా మరింత ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచానికే 'ఆక్వా హబ్ గా మారుస్తామని, మత్స్యకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం ఉద్ఘాటించారు. రైతులు ఆధునిక పద్ధతులు అవలంబించి ఆర్థికంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు.ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి (క్యాంప్ కార్యాలయం) వెళ్లిన భట్టి విక్రమార్క..తన కుమారుడి వివాహ వేడుకకు రావాల్సిందిగా చంద్రబాబును సాదరంగా ఆహ్వానించారు.మార్చి 5వ తేదీన హైదరాబాద్‌లో భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహ వేడుక జరగనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన భట్టి విక్రమార్క, తప్పకుండా హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరారు. ఈ భేటీలో భట్టి విక్రమార్కతో పాటు తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు కూడా ఉన్నారు. ఉభయ రాష్ట్రాల నేతల మధ్య ఈ భేటీ ఆత్మీయంగా సాగింది.

స్పీకర్ అయ్యన్నపాత్రుడితో భేటీ

ముఖ్యమంత్రితో సమావేశం అనంతరం ఏపీ అసెంబ్లీలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడిని కూడా భట్టి విక్రమార్క కలిశారు. తన కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేసి, వేడుకకు రావాల్సిందిగా ఆహ్వానించారు. మర్యాదపూర్వకంగా సభాపతిని కలిసిన తెలంగాణ మంత్రులుఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడిని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. వీరు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అయ్యన్నపాత్రుడిని కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుడు సూర్యవిక్రమాదిత్య వివాహానికి రావాల్సిందిగా భట్టి ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం వారు కాసేపు ముచ్చటించుకున్నారు. కాగా, మార్చి 5వ తేదీన హైదరాబాద్‌లో భట్టివిక్రమార్క తనయుడి వివాహం జరగనుంది.అంతకుముందు, ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉదయం మల్లు భట్టివిక్రమార్క బెజవాడ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, అర్చకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. దర్శనం అనంతరం భట్టివిక్రమార్కకు పండితులు వేదాశీర్వచనం అందించారు. అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు.ఏపీ సీఎం చంద్రబాబును తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. తన కుమారుడి వివాహానికి హాజరు కావాలని చంద్రబాబును భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించారు.భట్టి విక్రమార్క కుమారుడు సూర్యవిక్రమాదిత్య వివాహం మార్చి 5వ తేదీన హైదరాబాద్‌లో జరగనుంది. ఈ వేడుకకు సంబంధించిన ఆహ్వాన పత్రికను డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్ బాబు కలిసి చంద్రబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల నేతలు కాసేపు ముచ్చటించుకున్నారు. ఈ సమావేశం పూర్తిగా మర్యాదపూర్వకంగానే జరిగిందని, ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని స్పష్టమవుతోంది. తన కుమారుడి వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని చంద్రబాబును భట్టి విక్రమార్క కోరారు.మంత్రులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.ఆకస్మిక తనిఖీలకు వెళ్తారా? లేదా తాను మొదలు పెట్టాలా అని వైద్యాధికారులపై సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు.

## వర్సిటీల్లో 'మ్యాన్‌పవర్ ఆడిట్'.. 30 రోజుల్లో అక్రమ నియామకాలపై వేటు

జరిగిన అక్రమ నియామకాలపై ప్రత్యేకంగా 'మ్యాన్‌పవర్ ఆడిట్' నిర్వహిస్తామని, 30 రోజుల్లో నివేదిక తెప్పించుకుని అనర్హులపై వేటు వేస్తామని ఆయన స్పష్టం చేశారు.శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో విశాఖపట్నం ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్.. ఏయూలో గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, కాంట్రాక్ట్, రోజువారీ వేతన సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ.. గత ప్రభుత్వంలో వర్సిటీల్లో వైసీపీ కార్యకర్తలను విచ్చలవిడిగా నియమించుకున్నారని, ఈ అక్రమాలపైనే మ్యాన్‌పవర్ ఆడిట్ చేపడుతున్నామని తెలిపారు. ఈ ఆడిట్ పూర్తయ్యాక, ఆర్థిక శాఖతో చర్చించి ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌పై తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.అదేవిధంగా, ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి అవకతవకలపై విజిలెన్స్ విచారణ జరుగుతోందని, మరో 45 రోజుల్లో ఆ నివేదిక ప్రభుత్వానికి అందుతుందని మంత్రి వెల్లడించారు. ఆ రిపోర్టు ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గత ప్రభుత్వ నిర్వాకం వల్లే ఏయూ కీర్తి ప్రతిష్ఠలు మసకబారాయని లోకేశ్ విమర్శించారు. 2019లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో 29వ స్థానంలో ఉన్న ఏయూ, 2023 నాటికి 76వ ర్యాంకుకు పడిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికే 41వ ర్యాంకుకు మెరుగుపడిందని, త్వరలోనే వర్సిటీని టాప్-10లోకి తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఆంధ్రా యూనివర్సిటీ వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సభ్యులు కోరగా, దానిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. రేపటి విశాఖ పర్యటనలో వీసీతో సమావేశమై శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై సమీక్షిస్తానని, సభ్యుల సలహాలు కూడా తీసుకుని వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు.రాజకీయాల్లో ప్రజాప్రతినిధుల మధ్య ఉండే బంధం వారి కుటుంబాల మధ్య కూడా అనుబంధంగా మారాలనే ఉద్దేశంతో ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కర్నూలు, నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని కూటమి ప్రజాప్రతినిధులకు, వారి కుటుంబసభ్యులకు గురువారం ఉండవల్లిలోని తన నివాసంలో ఆత్మీయ విందు ఇచ్చారు. ఈ సమావేశం పూర్తిస్థాయి రాజకీయాలకు దూరంగా, ఒక ఫ్యామిలీ గెట్-టుగెదర్‌ను తలపించింది. రాజకీయ ఒత్తిళ్లకు దూరంగా, పూర్తి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ విందు సమావేశం జరిగింది.ఈ సందర్భంగా నేతల కుటుంబసభ్యులు ఒకరికొకరు పరిచయం చేసుకుని, సరదాగా ముచ్చటించారు. మంత్రి లోకేశ్ ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరించి, వారి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. "పిల్లలు ఏం చేస్తున్నారు? ఎక్కడ సెటిల్ అయ్యారు?" అంటూ ఆప్యాయంగా వాకబు చేశారు. ఈ క్రమంలో ఆయన సరదాగా మాట్లాడుతూ.. అబ్బాయిలకు 25 ఏళ్లకే పెళ్లి చేయాలని, తనకు 24 ఏళ్లకే వివాహమైందని గుర్తుచేసుకున్నారు. తన కుమారుడు దేవాన్ష్‌కు కూడా 25 ఏళ్లకు పెళ్లి చేసుకోవాలని ఇప్పటి నుంచే ట్యూన్ చేస్తున్నానంటూ నవ్వులు పూయించారు.ఈ ఆత్మీయ కలయికలోనూ లోకేశ్ తనదైన మార్క్ చూపించారు. నియోజకవర్గాల అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం ఆయా నేతలు గతంలో తనకు ఇచ్చిన వినతిపత్రాలపై తీసుకున్న చర్యల పురోగతిని వివరిస్తూ ప్రత్యేక నివేదికలను వారికి అందజేశారు. ఎన్ని పనులు పూర్తయ్యాయి, ఏవి పరిశీలనలో ఉన్నాయి, ఇంకా ఏవి మొదలుకాలేదు అనే వివరాలను స్పష్టంగా తెలియజేశారు. విందుకు హాజరైన మహిళామణులను గౌరవిస్తూ వారికి మంగళగిరి పట్టుచీరలను ఆత్మీయంగా బహూకరించారు. విందు ముగిసిన అనంతరం, ఇంటి గేటు వరకు స్వయంగా వచ్చి ప్రతి ఒక్కరికీ ఆత్మీయంగా వీడ్కోలు పలికి వారిని సాగనంపారు.ఈ సమ్మేళనానికి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు పీవీ పార్థసారధి, కేఈ శ్యాంబాబు, బొగ్గుల దస్తగిరి, బీవీ జయనాగేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు హాజరయ్యారు. అలాగే నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు భాష్యం ప్రవీణ్, పత్తిపాటి పుల్లారావు, చదలవాడ అరవింద్ బాబు, కన్నా లక్ష్మీనారాయణ, యరపతినేని శ్రీనివాసరావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ తమ కుటుంబసభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఏపీ శాసనసభలో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలపై ఎమ్మెల్యే వాల్మీకి పార్థసారథి అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. ప్రస్తుతం 943 రకాల సేవలను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు కోటి 40 లక్షల మంది ప్రజలు ఈ సేవలను పొందారని వివరించారు. వాట్సాప్ గవర్నెన్స్‌కు కృత్రిమ మేధస్సును జోడించి యూజర్ ఫ్రెండ్లీగా మార్చామని చెప్పారు.ఉన్న సౌకర్యాలను ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునేలా చేశామని తెలిపారు.

## ఆరోగ్యంపై ఆందోళన అనవసరం..రొటీన్ చెకప్‌లో భాగంగా ఆస్పత్రికి వచ్చా

ఈ మేరకు ఆయన వివరణ ఇచ్చారు. బొత్సకు బ్రెయిన్ స్ట్రోక్ అంటూ విస్తృతంగా జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో ఆయన క్లారిటీ ఇచ్చారు. అటు, బొత్స కుటుంబ సభ్యులు కూడా ఈ ప్రచారాన్ని ఖండించారు. తాను ఆరోగ్యంగానే ఉన్నానని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ అన్నారు. తన ఆరోగ్యంపై ఆందోళన అనవసరమన్న బొత్స.. రొటీన్ చెకప్‌లో భాగంగా ఆస్పత్రికి వచ్చానని ఆయన స్పష్టం చేశారు. బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురయ్యారంటూ సోషల్ మీడియాలో వార్తలు రావడంతో ఆయన స్పందించారు.. తాను ఆరోగ్యంగానే ఉన్నానని తెలిపారు.'ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తానే ఆపించానని తెలంగాణ అసెంబ్లీలో ఆ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.. అది వాస్తవమా? కాదా?.. రేవంత్ వ్యాఖ్యలను చంద్రబాబు ఎందుకు ఖండించలేదు? రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడతారా?.. అది చూస్తూ మేం ఊరుకోవాలా? ప్రతిపక్షంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం సభలో మేం ప్రశ్నిస్తే సమాధానం చెప్పరా? మీరు ఏం చెప్పినా మేం తలూపాలా..?" అంటూ శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ నిప్పులు చెరిగారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతలను ఈ ప్రభుత్వం పూర్తి చేస్తుందో లేదో సూటిగా జవాబు చెప్పాలి అని నిలదీశారు. అధికారపక్షం జవాబు చెప్పకుండా దాటవేయటాన్ని బట్టి రేవంత్‌రెడ్డి చెప్పిందే నిజమేనని ఒప్పుకున్నట్లైందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై మేం అడిగిన ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పలేక దాటవేత ధోరణి ఎందుకు అని ప్రశ్నించారు. 'సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి.. లేదంటే సమాధానం చెప్పలేం.. తర్వాత చెబుతామని ఒప్పుకోండి. ఇది రాజకీయ అంశం కాదు.. రాష్ట్ర ప్రజలకు సంబంధించిన విషయం' అని తేల్చి చెప్పారు. చంద్రబాబుతో తనకున్న సన్నిహిత సంబంధాలతో రాయలసీమ లిఫ్ట్ పనులను నిలిపివేయించానని రేవంత్‌రెడ్డి పేర్కొనటంపై అధికారపక్షం సమాధానం చెప్పాలన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ఈ ప్రాజెక్టు రాయలసీమకు ఎంత అవసరమో గుర్తించి ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎన్ని గొడవలు వచ్చినా పనులు చేపట్టామని గుర్తు చేశారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా 'పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్'పై గురువారం శాసన మండలిలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు ఇషాక్‌బాషా, పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడారు. దీనిపై నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పందిస్తూ.. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ 2014లో పూర్తయిందని, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని జాతీయ హరిత ట్రిబ్యునల్(ఎన్‌జీటీ) ఆదేశాల మేరకు నిలిపివేశారని, ఆ పథకంలో 22.82 శాతం పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. రాయలసీమకు ఎంతో అవసరమైన ఆ ప్రాజెక్టును పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ ఇషాక్‌బాషా డిమాండ్ చేశారు. రాయలసీమ నీటి కష్టాలను తీర్చేందుకు వైఎస్ జగన్ ఆ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ఆ ప్రాజెక్టును నిలిపివేయడం వల్ల రాయలసీమకు తీవ్ర నష్టం జరుగుతోందని, రాయలసీమ వాసిగా దీనికి చంద్రబాబు ఏం సమాధానం చెబుతారని ఇషాక్ బాషా ప్రశ్నించారు. స్వప్రయోజనాల కోసం తెలంగాణ ప్రభుత్వంతో లాలూచీ పడి రాయలసీమకు హక్కుగా రావాల్సిన నీటిని ఆపడం న్యాయమా? దాన్ని పూర్తి చేస్తారా? లేక రాయలసీమ ద్రోహిగా మిగిలిపోతారా? అని ఇషాక్ బాషా ధ్వజమెత్తారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అవసరంలేదని చంద్రబాబు చెప్పడం దుర్మార్గమని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మండిపడ్డారు. పోతిరెడ్డిపాడు నుంచి గత 20 ఏళ్లుగా నీటిని పూర్తిగా వాడుకోలేకపోయామన్నారు. రేవంత్‌రెడ్డి ప్రకటనను సీఎం, నీటిపారుదల శాఖ మంత్రి ఖండించకపోవడం దారుణమన్నారు. ఎత్తిపోతల ప్రాజెక్టును కచ్చితంగా చేపట్టి రాయలసీమ ఎడారి కాకుండా కాపాడాలని కోరారు.

# సభను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు

సభ నిర్వహణకు అంతరాయం కలిగించే వైసీపీ సభ్యుల చర్యలను ఖండించారు. కల్తీ నెయ్యి మరియు తిరుమల లడ్డూ అంశాలపై చర్చ విషయంలో మండలిలో గందరగోళం నెలకొనడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. చర్చకు ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉన్నప్పటికీ, ప్రతిపక్ష సభ్యులు ఉద్దేశపూర్వకంగా సభను అడ్డుకోవడం బాధాకరమని అన్నారు. బీఏసీ సమావేశం ఏర్పాటు చేయాలని, ఎన్ని రోజులైనా చర్చకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. సభలో మేము లేనివి మాట్లాడలేదు, ఉన్న విషయాలనే ప్రస్తావిస్తున్నాం. ప్రతిపక్ష సభ్యులు నోటీసు ఇవ్వకపోయినా, బీఏసీలో ఒప్పుకున్న అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం. తిరుమల లడ్డూ అంశంపై మార్చి 4, 5, 6, 7 తేదీల్లో ఎన్ని రోజులైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని మంత్రి తెలిపారు. చర్చ జరిగితే నిజాలు బయటపడతాయనే భయంతోనే ప్రతిపక్షం సభకు అంతరాయం కలిగిస్తోందని మంత్రి విమర్శించారు. ఏదైనా అంశాన్ని లేవనెత్తి చర్చకు ముందుకు రాకపోవడం ప్రతిపక్ష సభ్యుల అసమర్థతకు నిదర్శనమని అన్నారు. సభను సజావుగా నడవనీయకుండా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు. కూటమి సభ్యులందరూ చర్చకు సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. అసత్య ఆరోపణలతో ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు ఫలించవని, వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన అన్నారు. ఏపీ అసెంబ్లీలో వ్యవసాయ బడ్జెట్‌పై మంత్రి అచ్చెన్నాయుడు ప్రసంగించారు. వ్యవసాయంలో డీప్ టెక్నాలజీ, కృత్రిమ మేధ, డ్రోన్ల వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం 11.64 శాతం వృద్ధి రేటును సాధించామని తెలిపారు. ఈ సంవత్సరం 16 శాతం వృద్ధి రేటును లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా సాగు సమాచారాన్ని అందుబాటులో ఉంచామని చెప్పారు. 'రైతన్నా మీకోసం' పేరుతో ఇటీవల వారోత్సవాలు నిర్వహించామన్నారు. 22.5 లక్షల పంపుసెట్లకు పగటిపూట 9 గంటల విద్యుత్ అందిస్తున్నామని, ఉచిత విద్యుత్ కోసం రూ.13,720 కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి వివరించారు.వరి, చెరకు వంటి పంటలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఖరీఫ్ సాగు లక్ష్యం 31.21 లక్షల హెక్టార్లు కాగా, 33.03 లక్షల హెక్టార్లు సాగు జరిగిందన్నారు. రబీలో 22.08 లక్షల హెక్టార్లు సాగైందని తెలిపారు. యాంత్రీకరణ, డిజిటలైజేషన్‌పై దృష్టి సారించామని చెప్పారు. గతేడాది చాలా పంటల ధరలు తగ్గిపోయాయని, పొగాకు వంటి పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి చరిత్ర సృష్టించామని చెప్పారు. మిర్చి ధర తగ్గినప్పుడు జగన్ గుంటూరు వెళ్లి ఆందోళన చేశారని, కానీ ఈ ఏడాది ధర పెరిగినప్పుడు ప్రభుత్వాన్ని ప్రశంసించాలి కదా అని వ్యాఖ్యానించారు. ష్రింప్ ఎక్స్‌పోర్టుల్లో అమెరికా సుంకాల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని అనుకున్నామని, కానీ ఇప్పుడు సుంకాలపై రిలాక్సేషన్ వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ హార్టికల్చర్ చేసేం దుకు ముందుకు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందోని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. గృహనిర్మాణం, ప్రజా సంబంధాలు, సమాచార శాఖలపై మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ.. 2019-24 మధ్య గృహనిర్మాణ శాఖ నిర్వీర్యమై పోయిందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో పట్టుమని 100 మంది కూడా ఒక కాలనీలో నివసించే పరిస్థితి లేదన్నారు.

# బంధం బలోపేతం

భాగస్వామ్యంగా మార్చుకున్నాయి. త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని, ఇందుకోసం చర్చలు వేగవంతం చేయాలని నిర్ణయాని కొచ్చాయి. గాజా శాంతి ప్రణాళికను భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఘర్షణల వల్ల మానవత్వం బలి కావొద్దని అన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఇజ్రాయెల్‌కు చేరుకున్న ప్రధాని మోదీ గురువారం జెరూసలేంలో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూతో సమావేశమయ్యారు. ఇరుదేశాల సంబంధాలతోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై వారిద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. భారతదేశ రక్షణ ప్రయోజనాలు మధ్య ఆసియాలో శాంతి, స్థిరత్వంతో ప్రత్యక్షంగా ముడిపడి ఉన్నాయని మోదీ ఉద్ఘాటించారు. కల్లోలిత గాజాలో సాధ్యమైనంత త్వరగా శాంతియుత పరిస్థితులు నెలకొనాలని కోరుకుంటున్నట్లు స్పష్టంచేశారు. మోదీ, నెతన్యాహూ భేటీ సందర్భంగా భారత్, ఇజ్రాయెల్ మధ్య మొత్తం 17 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. కృత్రిమ మేధ(ఏఐ), వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, తయారీ, సంస్కృతి, సముద్ర సంబంధిత వారసత్వ బంధం, వ్యవసాయం తదితర కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పటిష్టం చేసుకోవడమే ధ్యేయంగా ఇరుదేశాలు ఈ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. అంతేకాకుండా రక్షణ భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని తీర్మానించాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం బదిలీ చేసుకోవడం ద్వారా మిలటరీ హార్డ్‌వేర్ అభివృద్ధి, ఉత్పత్తి విషయంలో కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించాయి. మోదీ, నెతన్యాహు సమావేశంలో అమెరికా ఇరాన్ ఘర్షణ అంశంతోపాటు మధ్య ఆసియా పరిణామాలు ప్రత్యేకంగా ప్రస్తావనకు వచ్చాయి. సమస్యలు, సంక్షోభాలను సంప్రదింపులు, దౌత్య మార్గాలను పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అమెరికాఇరాన్ మధ్య ఉద్రిక్తతలు చల్లారడానికి శాంతియుత పరిష్కారం కోసం తమవంతు సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భారత్, ఇజ్రాయెల్ దేశాలు తమ సంబంధాన్ని 2017లో వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేర్చాయి. తాజాగా ఆ బంధం ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా మారింది. ఆర్థిక సహకారమే రెండు దేశాలకు గ్రోత్ ఇంజన్ అని ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు. పరస్పరం పెట్టుబడులను ప్రోత్సహించుకోవడానికి గత ఏడాది ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందంపై సంతకాలు చేశామని వెల్లడించారు. అతి త్వరలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) కుదుర్చుకోబోతున్నామని ప్రకటించారు. ఉగ్రవాదంపై ఉమ్మడిగా పోరాటం సాగించాలని తాము నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ప్రపంచంలో ఉగ్రవాదానికి స్థానం లేదన్నారు. అత్యాధునిక సాంకేతికతల విషయంలో ఇజ్రాయెల్‌తో భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకుంటామన్నారు. ఏఐ, క్వాంటమ్, క్రిటికల్ మినరల్స్ విషయంలో సహకారాన్ని వేగవంతం చేస్తామని వివరించారు. భారత యూపీఐ సేవలను ఇజ్రాయెల్‌లో ప్రవేశపెట్టడానికి ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. రక్షణ రంగంతోపాటు పౌర అణు ఇంధనం, అంతరిక్ష రంగాల్లో సహకారాన్ని మరింత పటిష్టం చేసుకుంటామని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు.

శ్రీచక్ర

ఆదివారం 01-03-2026

# కాజులూరులో ఆకట్టుకున్న సైన్స్ దినోత్సవ వేడుకలు

## విజేతలకు బహుమతులు అందజేత.

**కాజులూరు, ఫిబ్రవరి 28( శ్రీచక్ర):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాజులూరు లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి అధ్యక్షతన విద్యార్థుల సృజనాత్మకతకు పదునుపెట్టేలా ఆద్యంతం విజ్ఞానదాయకంగా జరిగాయి. వారం రోజులు నుండి విజ్ఞాన శాస్త్ర వారోత్సవాలను ప్రతి విద్యార్థి పాల్గొనేలా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకుంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొందేలా బోధించడమే కాకుండా విద్యార్థులలో పోటీతత్వాన్ని, సైన్స్ పట్ల మక్కువ కలిగేలా సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించిన సైన్స్ ఉపాధ్యాయులను ప్రశంసించారు. ముఖ్య అతిథి గా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి డేవిడ్ విద్యార్థులు అందరికీ అర్థమయ్యే రీతిలో మేకలోని వివిధ భాగాలైన ఊపిరితిత్తులు, ఆహార వాహిక, కాలేయము, మూత్రపిండాలు మొదలగు వాటిని చూపుతూ వివరించిన ప్రదర్శన ఆసక్తిని రేకెత్తించింది. విజ్ఞానశాస్త్రం పట్ల మక్కువ కలిగిన విద్యార్థులలో దాదాపు 120 మందికి పైగా విద్యార్థులతో ప్రాథమిక క్విజ్ వారినుండి ఎంపిక కాబడిన 25 మంది విద్యార్థులతో 5 రౌండ్ లలో ఫైనల్ క్విజ్ ఆద్యంతం ఉత్కంఠ కలిగించే రీతిలో నిర్వహించారు. సైన్స్ లో ముఖ్యమైన పటాలను వివిధ రంగులతో వేసిన ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి. మహిళా శాస్త్రవేత్తల వేషధారణతో వారి ఆవిష్కరణలు వివరిస్తూ



అమ్మాయిలు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. మొక్కలు నరకడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ ప్రదర్శించిన లఘునాటిక ఆలోచింపజేసింది. సైన్స్ ప్రాముఖ్యతను వివరిస్తూ చేసిన శాస్త్రీయ నృత్యం విద్యార్థులను ఉత్సాహ పరిచింది. అబ్దుల్ కలాం చెప్పిన గొప్ప విషయాలను తెలియజేస్తూ చేసిన నృత్యం కూడా ఆలోచింపజేసింది. సుమారు 80 మంది పైగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్ట్ ఎగ్జిబిట్స్ న్యాయ నిర్ణేతల ప్రశంసలను అందుకున్నాయి. అన్ని పోటీలలో ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు ,

**పాల్గొన్న విద్యార్థులు అందరికీ**

ప్రోత్సాహక బహుమతులు అందించారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు చింతా నారాయణమూర్తి తన మాతృమూర్తి చంద్రావతి జ్ఞాపకార్థం పాఠశాలలో గల ప్రతీ సెక్షన్ లో సైన్స్ లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. అంతేకాకుండా అన్ని సెక్షన్ లలో ఇప్పటి వరకూ ఒకరోజు కూడా మానకుండా పాఠశాలకు హాజరైన 16 మంది విద్యార్థులకు నగదు





ప్రోత్సాహకం అందించారు. సైన్స్ ఉపాధ్యాయులు నారాయణ మూర్తి భాస్కర సత్య ప్రసాద్, రాజ రాజేశ్వరి, గీతా కృష్ణవేణి, మిగిలిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గొల్లపాలెంలో హైస్కూల్లో ఘనంగా సైన్స్ దినోత్సవం







**కాజులూరు, ఫిబ్రవరి 28( శ్రీచక్ర):** జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపాలెం లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండలం విద్యా శాఖాధికారులు డేవిడ్ ,జాన్ , హెచ్ ఎంసుశీలా మణి తదితరులు విచ్చేసి విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను అభినందించారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రసన్న మౌనిక, నీటి సంఘం అధ్యక్షులు తాడి మాచారెడ్డి (రామారెడ్డి), పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముర్రే శివశంకర్, గ్రామ టీడీపీ అధ్యక్షులు నక్కా శ్రీను, పలివెల రాజు,చిన్న డాక్టర్, దీవెన వెంకన్న బాబు పంచాయతి సెక్రటరీ సూర్య ప్రకాశ రావు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఎంఈవో డేవిడ్ మానవ శరీరం లో ఊపిరి తిత్తులు,గుండె పని తీరు ను లైవ్ స్పెసిమెన్ సహాయ తో వివరించారు. సైన్స్ ఉపాధ్యాయులు గంగరాజు, అరుణ, శ్రీను బాబుని అభినందించారు.

# వీరశైవ లింగాయతుల సామాజిక సంక్షేమాభివృద్ధే నా ధ్యేయం,

## రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పోరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న,

**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి, 28 (శ్రీ చక్ర):** కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వం "వీరశైవ లింగాయత్ కార్పోరేషన్" చైర్మన్ తుల్జాపూర్ స్వప్న ఎమ్మిగనూరు మండల పరిధిలోని కె.తిమ్మాపురం గ్రామానికి రావడంతో గ్రామంలోని తాలుకా "వీరశైవ లింగాయత్ సంక్షేమ సేవా సమితి" కమ్యూనిటీ వ్యవస్థాపక అధ్యక్షులు బి.సి.నాగరాజు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాలుకా అధ్యక్షులు బి.సి.నాగరాజు, గ్రామ వీరశైవ కమ్యూనిటీ అధ్యక్షులు పెద్ద బసన్న, ప్రధాన కార్యదర్శి పెద్ద రామలింగప్ప లు మాట్లాడుతూ కె. తిమ్మాపురం గ్రామంలోని "శ్రీ బసవేశ్వర కళ్యాణ మండపం" నిర్మాణానికి తగిన ఆర్థిక, సహాయ, సహకారాలు అందించాలని కోరారు.అదేవిధంగా ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం మా వీరశైవులను బిసి "డి" క్యాటగిరీ క్రింద గుర్తించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం "ఓబీసీ"



జాబితా లో చేర్చలేదని అలాగే వీరశైవులకు రాష్ట్ర రాజధాని అమరావతి లో "శ్రీ బసవేశ్వర భవన్" ను ఏర్పాటు చేయాలని, ప్రముఖ శివాలయాల్లో, క్షేత్రాల్లో వీరశైవలకు నామినేషన్ పదవులు ఇవ్వాలని వీరశైవ లింగాయతుల సంఘం సభ్యులు కోరారు. ముఖ్యంగా ప్రత్యేక స్మశాన వాటికలు, ప్రత్యేక వీరశైవ లింగాయత్ కాలనీలు, వీరశైవుల సాధికారతలో భాగంగా నిధులు మంజూరు చేయాలని కోరారు. వీరశైవ లింగాయతుల సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తమ వంతుగా పూర్తిగా కృషి



చేసి సహాయ సహకారాలు అందించాలని వినత పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తుల్జాపూర్ స్వప్న మాట్లాడుతూ ఖచ్చితంగా తిమ్మాపురం వీరశైవ లింగాయత్ ల "శ్రీ బసవేశ్వర కళ్యాణ మండపం" నిర్మాణానికి తగిన ఆర్థిక, సహాయ, సహకారాలు అందించడమే గా? గాక పై విషయాలన్నీంటిని ప్రభుత్వ ఉన్నతాధికారుల, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి తమ వంతుగా పూర్తిగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ వీరశైవ లింగాయత్ కమ్యూనిటీ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబటి రాంబాబును పరామర్శించిన తెల్లం బాలరాజు





**బుట్టాయిగూడెం ఫిబ్రవరి 28 (శ్రీ చక్ర):** వైసిపి మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబం పై జరిగిన దాడి సంఘటనపై పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి రాంబాబు ఇల్లు కార్యాలయము కారు ధ్వంసం చేసిన పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రజాస్వామ్యంలో ఇ లాంటి భౌతిక దాడులకు తావు లేదని అంబటి రాంబాబు కుటుంబంపై భౌతిక దాడులు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆరోపించారు .ఇ లాంటి దాడులకు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు భయపడే ప్రసక్తి లేదని కష్ట సమయంలో తాము అందరికీ అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు.

# విధుల్లోనే ఉండగా ఆకస్మికంగా ఏపీఎస్ఆర్టీసీ కండక్టర్ గుండెపోటుతో మృతి



**ఎమ్మిగనూరు,ఫిబ్రవరి, 28 (శ్రీ చక్ర):** ఎమ్మిగనూరు ఏపీఎస్ఆర్టీసీ లో పనిచేస్తున్న ఎర్నింగ్ సెక్షన్ లో పనిచేస్తున్న ఏం.ఎల్.రెడ్డి కండక్టర్/ఓ. డి. ఏ. డి. సి. హఠాత్తుగా కడుపులో మంట రావడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డ కండక్టర్ను సెక్యూరిటీ సిబ్బంది వెంటనే గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కు తీసుకువెళ్లగా దారిలోనే గుండెపోటుతో మరణించారని వైద్యులు నిర్ధారించారు. మరణించిన విషయం తెలుసుకున్న డిపో మేనేజర్ సి.మద్దిలేటి నాయుడు, నేషనల్ మద్దూర్ యూనియన్ అసోసియేషన్ డిపో కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ లు హుటాహుటిన గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కు వెళ్లి చూడగా అప్పటికే ఆయన మరణించారన్న విషయాన్ని ఆయన తల్లి, భార్యకు తెలుపగా వారు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి హుటాహుటిన వచ్చారు.ఆరోగ్యంగా ఉన్న ఆయన హఠాత్తుగా చనిపోవడంతో ఏపీఎస్ఆర్టీసీ లో పనిచేస్తున్న ఉద్యోగులందరిని ఆశ్చర్యానికి గురి చేసింది.దేవుడు ఆయన ఆత్మకు శాంతిని కలిగించాలని, అదేవిధంగా ఆయన కుటుంబానికి కూడా ధైర్యాన్ని ప్రసాదించాలని ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులందరూ ఆ దేవదేవున్ని వేడుకున్నారు.

# ఉరుకుంద ఈరణ్ణ స్వామి ఆలయ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం,

**కౌతాళం,ఫిబ్రవరి, 28( శ్రీ చక్ర):** కర్నూలు జిల్లా ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కౌతాళం మండల పరిధిలోని శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ కమిటీ చైర్మన్గా టి.జి.పాండురంగ శెట్టి బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రాలయం తెదేపా ఇంచార్జీ ఎన్. రాఘవేంద్ర రెడ్డి,బిజెపి నాయకులు పురుషోత్తం రెడ్డి, కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప,బిజెపి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ తెదేపా మండల అధ్యక్షులు సురేష్ నాయుడు,యువ నాయకులు రాకేష్ రెడ్డి, ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ పాలక మండలి సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ముందు కూటమి నాయకులందరూ ఉరుకుంద ఈరన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో కూటమి నాయకులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రతి ప్రతి ఒక్క పాలక మండలి సభ్యులు,నాయకులు అందరూ కలిసికట్టుగా భాగస్వాములు కావాలని సూచించారు. రాష్ట్రంలో ముఖ్య ఆలయాలలోనే ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం ఉండేవిధంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.టిజి.కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధికి మరింతగా సహకరించి మీ వంతుగా సహాయ సహకారాలు అందించి కృషి చెయ్యాలని మంత్రాలయం నియోజకవర్గం ప్రజలు కోరడమైనది. ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రతి ఒక్క సమస్యను అందరి దృష్టికి తీసుకెళ్ళి సమస్యను సానుకూలంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కూటమి ప్రభుత్వ పాలకులు తెలిపారు. గత వైకాపా ప్రభుత్వం ఆలయాలను ధ్వంసం చేసిన దాఖలాలు కూడా ఉన్నాయని, అందువల్ల హిందూ దేవాలయాల మీద కూడా దాడులు జరిగాయని అలాంటి వాటిని కూటమి ప్రభుత్వం ఉపేక్షించే ప్రసక్తే లేదని, అందువల్ల కూటమి ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకుంటుందని కూటమి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు ముత్తురెడ్డి,రామిరెడ్డి, టిబిపి చైర్మన్ టిప్పుసుల్తాన్, సింగిల్ విండో చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు బోయ మారెప్ప,రామలింగ,కురువ వీరేష్, ముకన్న,గిరి,ఉసేని,నరసన్న,పోతులయ్య, బిజెపి రమేష్,చిన్న,జనసేన పులిరాజు,రామాంజినేయులు, మాలపల్లి వెంకటేష్,డా"రాజానందు, కాసుల





నరసప్ప,మహాదేవ,ఈరణ్ణ,గొట్టయ్య, మొదలగు కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ,





**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి, 28 (శ్రీ చక్ర):** ఎమ్మిగనూరు పట్టణంలోని 27వ వార్డు టీబీపీ కాలనీలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధాప్య, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే తాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థ, సీసీ రోడ్లు, విద్యుత్ స్తంభాలు మరియు వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ పథకాలతోపాటు డీఎస్సీ మరియు కానిస్టేబుల్ నియామకాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్,మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, మరియు సిబ్బంది, పట్టణ మరియు వార్డు కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర):** రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రదేశంలో మరల ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో రోడ్ల మధ్యలో ఉండే మీడియన్ల పనులు, వాటికి పెయింటింగ్ వేయడం మరియు మొక్కలు నాటే పనులలో పురోగతి తీసుకొని రావాలన్నారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చే పనులలో పురోగతిని తీసుకొని రావడంతో పాటు, గడువులోగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. నగరంలో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్ లైటింగ్ మరమ్మతులు చేయించాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. నేషనల్ హై వే స్ట్రెచ్ లలో మీడియన్స్ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు. అదే విధంగా నేషనల్ హైవే రోడ్ల మీద లైటింగ్ కొని చోట్ల లేవని పోలీస్, ఆర్ అండ్ బి అధికారులతో వివరాలు తీసుకొని వెంటనే ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు. రాళ్లదొడ్డి వద్ద రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి నిధులు మంజూరు అయినందున, పనులను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు. కెపాసిటీకి మించి ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్ల, ఆటో డ్రైవర్లు, ప్రైవేట్ బస్సు డ్రైవర్లు, ఆర్టీసీ బస్ డ్రైవర్ లు రూల్స్ పాటించకుండా రాష్





డ్రైవింగ్ చేయడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఈ అంశంపై డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి, కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రవాణా, పోలీస్ అధికారులను ఆదేశించారు.. హిట్ అండ్ రన్ కి సంబంధించి బాధితులకు నష్ట పరిహారం ఇవ్వాల్సిన కేసులు కర్నూలు ఆర్డీఓ వద్ద ఎక్కువ పెండింగ్ లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు.. స్టేట్ హైవే ఉ నేషనల్ హైవే అప్రోచ్ రోడ్ లకి సంబంధించి స్పీడ్ బ్రేకర్ లు వేసే పనులు ఇంకా పెండింగ్ లో ఉన్నాయని వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, ఎన్ హెచ్ పిడి లు, నేషనల్ హైవే ఎస్ డి సి సునీత, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన నృత్యోత్సవ పోటీలు



**కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర) :** నగరంలో గత మూడు రోజుల పాటు టీజీవీ ఫైవ్ ఆర్ట్స్ అకాడమీ, సౌత్ ఏషియా ఫెటార్నిటి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన నృత్య చిత్రలేఖన పాటల పోటీలు శనివారం రాత్రి ముగిశాయి. స్థానిక పరిణయ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ హాజరై మాట్లాడారు. చిన్నారులకు నృత్యంతో పాటు కళా, విద్యా తదితర రంగాల్లో ప్రవేశం ఉంటే భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణిస్తారని తెలిపారు. 800 మంది బాల బాలికలు ఈ పోటీల్లో పాల్గొనడం విశేషం అన్నారు. విద్యార్థులను ప్రోత్సాహిస్తున్న కేవీ భార్గవ్ కుమార్ ను ఆయన అభినందించారు. రాబోయే కాలంలో కళారంగానికి తనవంతు చేయూతను అందిస్తానన్నారు. టిజివి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ 800 మంది బాల బాలికలు పోటీల్లో పాల్గొన్న కర్నూలు చరిత్రలో ఇదే మొదటిసారి అన్నారు. పోటీలు టీజీవి కళాక్షేత్రంలో ముగింపు ఉత్సవాలు పరిణయ ఫంక్షన్ హాల్ లో జరగటం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ఇన్చార్జీలు శోభ, రజిత, హరి, నాగరాజు, లిఖిత, నలిని, రావూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక అభివృద్ధి ద్వారా జిడిడిపి, తలసరి ఆదాయం పెంపుకు చర్యలు చేపట్టాలి



## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర):** జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి ద్వారా జిడిడిపి, తలసరి ఆదాయం పెంపుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో ఎంఓయు చేసుకున్న పరిశ్రమల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందించాలని అధికారులను ఆదేశించారు.. పారిశ్రామిక అభివృద్ధి ద్వారా జిడిడిపి, తలసరి ఆదాయం పెరుగుతుందన్నారు.. అందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పెండింగ్ లేకుండా త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... ప్రధానమంత్రి విశ్వ కర్మ పథకం కింద లబ్ధిదారులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఎల్డీఎం ను ఆదేశించారు. అదే విధంగా పీఎంఈజిపి కింద కేటాయించిన లక్ష్యాలను సాధించడం జరిగిందని, మరింత లక్ష్యాన్ని పెంచి రుణాలను మంజూరు చేయించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ అధికారి, ఎల్డీఎం లను ఆదేశించారు.. ఎమ్ఎస్ఎంఈలకు సంబంధించి అవగాహన కల్పించి, ఎక్కువ మంది పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే విధంగా ప్రజలను ప్రోత్సహించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం అశోక్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ కుమార్ రెడ్డి, ఎల్డీఎం రామచంద్రరావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, డిపిఓ భాస్కర్, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా దళిత్ ఇండస్ట్రీస్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి జిల్లా అధ్యక్షులు శ్రీధర్



**నందిపేట్, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర):** నందిపేట్ లోని పాలిటెక్నిక్ కాలేజీలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా ప్రెసిడెంట్ బోయిని శ్రీధర్ ఆధ్వర్యంలో డ్రగ్స్ మరియు మత్తు పానీయాల నిర్మూలనపైన శనివారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువత మత్తుకు బానిస కాకూడదని, విలువైన బంగారు భవిష్యత్ పాడు చేసుకోవద్దని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందిపేట్ డాక్టర్ సౌమ్య మరియు ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం కోసం సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధులు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, నందిపేట్ మండల్ చైర్మన్ సంజీవ్, నిజామాబాద్ డిస్ట్రిక్ట్ వైస్ చైర్మన్ కట్ట రాజు, తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడం వలన కాలేజీ ప్రిన్సిపాల్ గారు ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి సంస్థ ప్రతినిధులను అభినందించడం జరిగింది.

# మహిళలు, బాలల రక్షణ సైబర్ నేరాలు, రహదారి భద్రత పై అవగాహన



**కర్నూలు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర):** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో మహిళలు, బాలల రక్షణ, సైబర్ నేరాల నివారణ, రహదారి భద్రత మరియు పోలీస్ సేవల పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పోలీసు అధికారులు విస్తృత స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలు మరియు పట్టణాలు, గ్రామాలను సందర్శించి సీఐలు, ఎస్సైలు, జీఎంఎస్కేలు కలిసి వివిధ అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ప్రధానంగా మహిళలపై నేరాలు , బాల్య వివాహాల నిరోధం, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ పై అవగాహన, ఈవ్ టీజింగ్ పై నియంత్రణ, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ట్రాఫిక్ నిబంధనలు , పోలీస్ సేవల గురించి సూచించారు. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన డయల్ 112 , డయల్ 100 , 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ గురించి వివరించారు.

# ఆపరేషన్ వజ్ర ప్రహార్ చేపట్టిన కర్నూలు పోలీసులు





**కర్నూలు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర):** రాష్ట్ర డిజిపి చేపట్టిన ఆపరేషన్ వజ్ర ప్రహార్ కార్యక్రమంలో భాగంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో కర్నూలు పోలీసులు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహిస్తున్నారు. కర్నూలు, ఆదోని , పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ ల పరిధిలలోని ఆయా గ్రామాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. శనివారం ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పెద్ద కడుబూరు పియస్ పరిధిలోని జాలవాడి గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి , కోసిగి సర్కిల్ సి.ఐ శ్రీ మంజునాథ్ , చంద్రబాబు , పెద్దకడబూరు ఎస్సై శ్రీ నిరంజన్ రెడ్డి , పోలీసు సిబ్బంది కలిసి పాల్గొన్నారు. ఈ తనిఖీలలో అనుమానిత ప్రాంతాలు, అనుమానిత వ్యక్తుల ఇళ్ళ లో సోదాలు , పంటపొలాల్లో గంజాయి , నాటుసారా తయారీ, మద్యం అక్రమ విక్రయాలు, గుట్కా నిల్వలు వంటి అంశాలపై సోదాలు నిర్వహించారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. ఆదోని సబ్ డివిజన్ ఆదోని పోలీసులు వాల్మీకి నగర్ లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. 10 లీటర్ల నాటు సారా, 12 మద్యం సీసాలు, నంబర్ ప్లేట్ లేని 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు రాజశేఖర్ రెడ్డి, నల్లప్ప, రామలింగమయ్య, చంద్రశేఖర్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద రోగులకు ఆర్థిక భరోసా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి



**కర్నూలు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర):** ముఖ్యమంత్రి సహాయనిధి పేద రోగులకు ఆర్థిక భరోసా నిస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. కర్నూలు నగరంలోని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద్వారా మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి బాధితులకు అందజేశారు. నంద్యాల మండలం పొన్నాపురం గ్రామానికి చెందిన సింగవరం ఎల్లస్వామికి రూ. 1,05,343 లక్షలు, నంద్యాల మండలం అయ్యలూరు గ్రామానికి చెందిన రామాంజనేయులుకు రూ. 51,778 వేలు, పగిడ్యాల మండలం లక్ష్మా పురం గ్రామానికి చెందిన ఎల్. శివలక్ష్మమ్మ కు రూ. 58,000 వేలు, పాణ్యం మండలం నెరవాడ గ్రామానికి చెందిన జి. లక్ష్మీదేవికి రూ. 68,916 వేలు, బండి ఆత్మకూరు మండలం పెద్ద దేవళాపురం గ్రామానికి చెందిన పి. వెంకటజోష్ణ కు రూ. 30,095 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందుకున్న భాధితులు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

# బైంసా పట్టణ మున్సిపల్ చైర్మన్ సన్మానించిన ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరి



**భైంసా, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర):** సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశానుసారం రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరి, జిల్లా డైరెక్టర్ సింగ్ భైంసా పట్టణ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన తూము దత్త్రాత్రిని, వైస్ చైర్మన్ మీర్జా ఇద్రిస్ బిగ్ ని శాలువాతో శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బైంసా మండల ప్రతినిధులు గోవింద్ స్వామి, అడెల్లి సాయి కిరణ్, టి వెంకటేష్, జి ప్రకాష్ పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాప పండరి మాట్లాడుతూ పట్టణంలోని సామాన్యులకు, పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా, వారి వారి వార్డులలో ఏ ఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకుని వాటిని పరిష్కరించడంలో ముందుండాలని తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ తూము దత్త్రాత్రి మాట్లాడుతూ తప్పకుండా పట్టణ అభివృద్ధికై, పేదల అభివృద్ధికై నా వంతు కృషి చేస్తానని అన్నారు. వైస్ చైర్మన్ మీర్జా ఇద్రిస్ బేగ్ మాట్లాడుతూ సామాజిక సేవలు అభినందించదగినవని, తప్పకుండా మా సలహా సహకారాలు మీకు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు

# జిల్లాలో మార్చి మాసంలో 2,36,152 మందికి రూ.103.86 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ

అమ్మ వృద్ధుల శరణాలయంలో పింఛనుదారులకు పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి







**కర్నూలు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర):** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద మార్చి మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 36 వేల 152 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.103.86 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా స్థానిక మద్దూర్ నగర్ లోని అమ్మ వృద్ధుల శరణాలయంలో లక్ష్మి కి వితంతువు పెన్షన్, లక్ష్మీ దేవి, అంబు, కృష్ణమ్మ, సర్వేశ్వరమ్మ, సంజమ్మ లకు వృద్ధాప్య పెన్షన్, శశికళ, నాగవేణి, ఈశ్వరమ్మ లకు వైకల్య పెన్షన్ లను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 1వ తేది ఆదివారం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ఒక రోజు ముందుగానే పంపిణీ చేస్తోందన్నారు.. పెన్షన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధులతో ఆత్మీయంగా మాట్లాడి వారి విషయాలను అడిగి తెలుసుకున్నారం నిర్వాహకులు వృద్ధులను బాగా చూసుకోవాలని సూచించారు. పెన్షన్ ప్రతి నెల సరైన సమయానికి అందిస్తున్నారా, అని ఆరా తీశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# బీజేపీకి దారి చూపుతున్న రేవంత్





సువిశాల భారతదేశంలో తెలంగాణ ఒక రాష్ట్రం మాత్రమే. కానీ, దేశాన్ని పాలిస్తున్న ప్రధాని మోదీకి మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ దారి చూపుతున్నారు. ఇబ్బంది వచ్చినప్పుడల్లా ఆదుకుంటున్నారు. ఇదేదో వ్యంగ్యంగా చెప్తున్న మాట కాదు, ఇప్పటివరకు దేశంలో జరిగిన వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో ఇబ్బందుల్లో ఉన్న బీజేపీని రేవంతే ఆదుకుంటున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రెండు ప్రధాన రాష్ట్రాలు కర్ణాటక, తెలంగాణ ప్రభుత్వాల పనితీరు దేశవ్యాప్తంగా బీజేపీకి ప్రచారానికి ఉపయోగపడుతున్నది. ఇంకా చెప్పాలంటే, తెలంగాణ ఇంకాస్త ఎక్కువగానే ఉపయోగపడుతున్నది. తెలంగాణలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో పాటు 'టీఎస్'ను 'టీజీ'గా మార్చడం, తెలంగాణ తల్లి విగ్రహ మార్పు, తెలంగాణ అస్తిత్వ గుర్తులను చెరిపివేయడం లాంటి చర్యలను దేశవ్యాప్తంగా బీజేపీ బాగానే వాడుకుంటున్నది. ఇప్పటికే ఢిల్లీలోని వీధుల పేర్లను బీజేపీ మార్చేసింది. రాజ్యాంగాన్ని కూడా బీజేపీ మారుస్తుందని కాంగ్రెస్ విమర్శిస్తున్నది. జాతీయ పతాకం.. మూడు రంగుల కాంగ్రెస్ జెండాను పోలి ఉందని, దాన్ని మార్చాలని కాంగ్రెసేతర పక్షాలు గతంలో డిమాండ్ చేశాయి. ఇప్పుడు కూడా మోదీ సర్కార్‌పై ఈగ వాలకుండా ఉండేలా రేవంత్ రెడ్డి చర్యలు కనిపిస్తున్నాయి. తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిలా మార్చిన హస్తం పార్టీ బీజేపీ చేపట్టే మార్పులను ఏమని ప్రశ్నించగలదు? హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రధానంగా తెలంగాణలోని రేవంత్ పాలన గురించే మోదీ ప్రచారం చేశారు. హర్యానాలో ఎగ్జిట్ పోల్స్‌లోనే కాదు, చివరికి ఓట్ల లెక్కింపు ప్రారంభంలో సైతం కాంగ్రెస్ గెలుస్తుందనే అనిపించింది. తీరా బీజేపీ ఘన విజయం సాధించింది. మహారాష్ట్రలోనూ కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తుందని మొదటినుంచీ వినిపించగా.. బీజేపీ కూటమి ఏకపక్షంగా విజయం సాధించింది. ప్రత్యేకించి, కర్ణాటక, తెలంగాణల్లోని కాంగ్రెస్ ప్రభుత్వాల పాలన మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను బాగా ఇబ్బంది పెట్టింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మీడియా సమక్షంలో వెల్లడించారు. 'మేమేమో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పథకాలు అద్భుతంగా అమలవుతున్నాయని ప్రచారం చేస్తుంటే, మీరేమో ఉచిత బస్సు పథకం అమలు చేయలేకపోతున్నాం, సమీక్షిస్తాం అని చెప్తున్నారు. ఇదేం పద్ధతి' అని సొంత పార్టీ పాలకులను బహిరంగంగా నిలదీశారు. మోదీ కూడా సరిగ్గా ఇదే పని చేశారు. మహారాష్ట్రలో ప్రతి సమావేశంలోనూ కర్ణాటక, తెలంగాణ సర్కార్ల వైఫల్యాలను ఎత్తిచూపారు. ప్రత్యేకించి, ఆరు గ్యారెంటీలంటూ తెలంగాణలో అధికారంలోకి వచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని విస్తృతంగా ప్రచారం చేశారు. ఒక దశలో మహారాష్ట్ర ఎన్నికలు కాస్త తెలంగాణ ఎన్నికలు అనుకునేట్టుగా మారిపోయాయి. ముఖ్యమంత్రి రేవంత్‌తో పాటు మంత్రులు మహారాష్ట్రలో బైఠాయించి ప్రచారం చేశారు. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని కోట్ల రూపాయల తెలంగాణ సొమ్మును వెచ్చించి మహారాష్ట్ర పత్రికల్లో ప్రకటనలు ఇచ్చారు. అయితే, ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు మినహా ఏదీ అమలుకు నోచుకోలేదని, మహిళలకు నెలకు రూ.2500, పింఛన్ 4 వేలకు పెంపు, రైతుబంధు తదితర హామీలు అమలు కాలేదని బీజేపీ ప్రచారం చేసింది. ఆ ప్రచారం బాగానే ప్రభావం చూపింది. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం. ప్రతిపక్షాలకు ఏమైనా మాట్లాడే అవకాశం ఉంటుంది. కానీ, అధికార పక్షానికి మాత్రం తాము ఇచ్చిన హామీలను నేరవేర్చడం తప్ప విపక్షంపై విమర్శలు చేసే అవకాశం ఉండదు. విమర్శలు చేసినా దాని ప్రభావం తక్కువే. కేంద్రంలో బీజేపీ పదేండ్ల నుంచి అధికారంలో ఉన్నది. నిజానికి, విపక్షాలు చేసే విమర్శలకు సమాధానం చెప్పాల్సిన స్థానంలో బీజేపీ ఉంది. అంతే తప్ప తాను విమర్శించే పరిస్థితిలో లేదు. కానీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో వైఫల్యాలను, అమలుకు నోచుకోని హామీలను బీజేపీ అన్ని రాష్ట్రాల్లో ప్రచారం చేస్తున్నది. మహాత్మాగాంధీ స్థానంలోనే సర్దార్ పటేల్‌ను నిలిపిన బీజేపీకి కాంగ్రెస్ గుర్తులను చెరిపేసి కొత్త గుర్తులను తెరపైకి తీసుకురావడం పెద్ద కష్టమేమీ కాదు. ఏమై నా ఇబ్బందులు, విమర్శలు వస్తే తెలంగాణలో కాంగ్రెస్ మార్చిన గుర్తులు బీజేపీకి ఉపయోగపడతాయి. కేసీఆర్‌పై తీవ్రమైన వ్యతిరేకతతో కాంగ్రెస్ పేర్ల మార్పు కార్యక్రమాన్ని ముందటేసుకున్నది. అంతేతప్ప ఈ మార్పుల వల్ల తెలంగాణకు ఒరిగేదేమిటో ఎవరికీ తెలియదు. తనకు ధైర్యం, భవిష్యత్తుపై ఆశ ఉండాలని దేవుడిని అత్యంత బలవంతుడైన రూపంలో మనిషి రూపొందించుకున్నాడు. అందుకే, తనకు లేనటువంటి బంగారు కిరీటాలు, నాలుగు చేతులను దేవుళ్లకు ఉన్నట్టు భావించాడు. శక్తివంతుడైన దేవుడు తనను కాపాడుతాడనేది మనిషి నమ్మకం. అదే విధంగా భరతమాతను, తెలుగుతల్లిని వివిధ రాష్ట్రాలవాళ్లు తమ మాతలను రూపొందించుకున్నారు. కాంగ్రెస్ వాదన, కాంగ్రెస్ అనుకూల కవుల వాదన ప్రకారం సగటు పేద మహిళలా తెలంగాణ మాత విగ్రహం ఉండాలనుకుంటే.. భారతమాత కూడా పేద మాతగానే ఉండాలి కదా? వాస్తవానికి, భారతమాత కిరీటం, బంగారు ఆభరణాలతోనే ఉంది కదా? ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో దేశంలోని 80 శాతం మంది ఇంకా దారిద్ర్యరేఖకు దిగువనే ఉన్నారు. 80 కోట్ల కుటుంబాలకు ఇప్పటికీ కేంద్రం సబ్సిడీ బియ్యం ఇస్తున్నది. కాంగ్రెస్ వాదన ప్రకారం ఇప్పుడున్న భరతమాత స్థానంలో నిరుపేద మహిళను భరతమాతగా ఎంపిక చేసుకోవాలేమో! రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనకు ఇంకా నాలుగేండ్లు మిగిలి ఉన్నాయి. మహిళలందరినీ కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు పదే పదే చెప్తున్నారు. ఇప్పుడు మామూలుగా ఉన్న తెలంగాణ తల్లి కొత్త విగ్రహం స్థానంలో నాలుగేండ్ల తర్వాత కోటీశ్వరురాలైన తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెస్తారా? ఏటా జీడీపీ లెక్కలు వస్తాయి. ఆ లెక్కలను బట్టి తెలంగాణ తల్లి రూపానికి మార్పులు చేస్తారేమో? కొందరు కవులకు కోటి రూపాయలు, హైదరాబాద్‌లో 300 గజాల భూమి నజరానాగా ప్రకటించారు. అయితే, 'ఒకవైపు సాంస్కృతిక విధ్వంసానికి పాల్పడుతూ మరోవైపు నజరానాలా?' అని ప్రముఖ కవి నందిని సిధారెడ్డి ఆ పురస్కారాన్ని తిరస్కరించారు. మరో కవి సుద్దాల అశోక్ తేజ మాత్రం కొత్త విగ్రహంలో తన తల్లి రూపం కనిపించిందని మురిసిపోయారు. ఈ నేపథ్యంలో 'తెలంగాణ ఉద్యమంలో అశోక్ తేజ ఎక్కడ?' అని కొందరు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న రోజుల్లో చంద్రబాబు నివాసంలో సుద్దాల చాలాసార్లు కనిపించారు. టీడీపీ ప్రచారానికి పాటలు రాశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా 'తలుపులు మూసి రాష్ట్రాన్ని విభజిస్తారా?' అని టీడీపీ కోసం ఆయన పాటలు రాశారు. పాటలు రాయడం ఆయన వృత్తి. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వ చర్య తెలంగాణ కవుల మధ్య చిచ్చుపెట్టినట్టు అయింది. నజరానాల వల్ల ప్రభుత్వం ఆశించిన ప్రయోజనం కన్నా వ్యతిరేక ప్రభావమే ఎక్కువ కలుగుతుంది. అక్బర్ రోడ్ వంటి పేర్ల మార్పుతో బీజేపీ ఏ ప్రయోజనమైతే ఆశించిందో అది ఆ పార్టీకి దక్కింది. పేర్ల మార్పుపై కాంగ్రెస్ ఎంత వ్యతిరేకిస్తే బీజేపీకి అంత లాభం అది ఫలితాల్లో కనిపించింది కూడా. కానీ, తెలంగాణలో కాంగ్రెస్ చేస్తున్న ఈ పేర్ల మార్పుతో రేవంత్ రెడ్డి ఇగో సంతృప్తి పడవచ్చు. అంతిమంగా కాంగ్రెస్‌కే నష్టదాయకం. పైగా ఈ అంశం దేశవ్యాప్తంగా అన్ని చిహ్నాల మార్పునకు బీజేపీకి ఉపయోగపడుతుంది. కాంగ్రెస్ వాదన, కాంగ్రెస్ అనుకూల కవుల వాదన ప్రకారం సగటు పేద మహిళలా తెలంగాణ మాత విగ్రహం ఉండాలనుకుంటే.. భరతమాత కూడా పేద మాతగానే ఉండాలి కదా? వాస్తవానికి, భారతమాత కిరీటం, బంగారు ఆభరణాలతోనే ఉంది కదా? ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో దేశంలోని 80 శాతం మంది ఇంకా దారిద్ర్యరేఖకు దిగువనే ఉన్నారు. 80 కోట్ల కుటుంబాలకు ఇప్పటికీ కేంద్రం సబ్సిడీ బియ్యం ఇస్తున్నది. కాంగ్రెస్ వాదన ప్రకారం ఇప్పుడున్న భరతమాత స్థానంలో నిరుపేద మహిళను భరతమాతగా ఎంపిక చేసుకోవాలేమో!

# దేశాభివృద్ధికి కీలకం జనగణన--2027

గృహ జాబితా, గృహ జనగణన ప్రక్రియలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి

జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



**కర్నూలు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర):** దేశాభివృద్ధికి కీలకం జనగణన--2027 అని, అధికారులు గృహ జాబితా, గృహ జనగణన ప్రక్రియలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. శనివారం భారత జనగణన--2027 తొలి దశలో భాగంగా నిర్వహించనున్న గృహ జాబితా, గృహ జనగణన కార్యక్రమాల నిర్వహణపై జిల్లా మరియు చార్జ్ స్థాయి అధికారులకు జి. పుల్లయ్య ఇంజినీరింగ్ ఉ టెక్నాలజీ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన--2027 కు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎన్యూమరేటర్లు ఫీల్డ్ స్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి, నిర్దేశిత విధానాల ప్రకారం ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. జాబ్ చార్ట్‌కు సంబంధించిన బాధ్యతలను ప్రతి అధికారి స్పష్టంగా తెలుసుకుని, సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు. ఫీల్డ్ స్థాయిలో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడంతో పాటు, సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని వారికి స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. జనగణన ప్రక్రియలో నాణ్యతా ప్రమాణాలను పాటించడం అత్యంత అవసరమని పేర్కొంటూ, క్వాలిటీ పనితీరును కనబరచాలని అధికారులను ఆదేశించారు. శిక్షణలో ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని, ఫీల్డ్ స్థాయికి వెళ్లే ముందు ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లాలో జనగణన--2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. అనంతరం శిక్షణ బోధన తీరును కలెక్టర్ అధికారులతో కలిసి కూర్చుని పరిశీలించారు. అనంతరం శిక్షణ కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను తనిఖీ చేసి అవసరమైన సూచనలు చేశారు. జనగణన--2027 నిర్వహణలో భాగంగా జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారిగా జిల్లా కలెక్టర్, సబ్ డివిజనల్ సెన్సస్ అధికారులుగా ఆర్డీవోలు, మున్సిపల్ చార్జ్ సెన్సస్ అధికారులుగా మున్సిపల్ కమిషనర్లు, మండల చార్జ్ సెన్సస్ అధికారులుగా తహశీల్దార్లు, అదనపు చార్జ్ అధికారులుగా ఎంపీడీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లుగా ఏ.ఎస్.వోలు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, జనగణన అధికారి జాయింట్ డైరెక్టర్ డా" జగన్నాథ్, డిప్యూటీ డైరెక్టర్ దివాకర్ భరిహా, జిల్లా కోఆర్డినేటర్ అధికారి దీపక్ భరద్వాజ్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, డీఈవో జి. సుధాకర్, ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి) అజయ్ కుమార్, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీవో (ఇంచార్జి) కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ పథకం కింద ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారుల గృహాలకు ఏప్రిల్ నాటికి సోలార్ ఇన్‌స్టలేషన్లను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, జనవరి 23 (శ్రీచక్ర):** పీఎం సూర్య ఘర్ పథకం కింద 23,077 ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల గృహాలకు ఏప్రిల్ నాటికి సోలార్ ఇన్‌స్టలేషన్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విద్యుత్ శాఖ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. శనివారం పిఎం కుసుమ్, పిఎం సూర్య ఘర్ పథకాల అమలుపై విద్యుత్ శాఖాధికారులతో, కాంట్రాక్టర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సౌర విద్యుత్ వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద రిజిస్టర్ చేసుకున్న వారికి సోలార్ రూఫ్ ప్లాంట్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్‌స్టలేషన్ సమయంలో మీటర్లు, ఇన్వర్టర్లు, ఎర్త్ వైరింగ్‌లో నాణ్యత పాటించాలని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెండర్లను ఆదేశించారు. మెటీరియల్ నాణ్యత, పైప్ సీలింగ్, ఎర్తింగ్ అంశాలపై జాగ్రత్త తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పీఎం కుసుమ్ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.. సమావేశంలో ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్, విద్యుత్ శాఖ ఈఈలు, సోలార్ వెండర్లు తదితరులు పాల్గొన్నారు..

# జిల్లాలో పచ్చదనాన్ని పెంచేలా విస్తృతంగా మొక్కల పెంపకం చేపట్టాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, ఫిబ్రవరి 28 (శ్రీచక్ర):** జిల్లాలో పచ్చదనాన్ని పెంచేలా విస్తృతంగా మొక్కల పెంపకం చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం 2026-27 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే మొక్కల పెంపకం (ప్లాంటేషన్ ) గురించి కలెక్టరేట్ లో కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యావరణ పరిరక్షణ మరియు పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే ధ్యేయంగా అధికారులు పని చేయాలన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున ప్లాంటేషన్ (మొక్కలు నాటడం) కార్యక్రమాన్ని చేపట్టాలని, అందుకు గాను 45 లక్షల మొక్కలను నాటడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి వివిధ ప్రభుత్వ శాఖలకు లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. వర్షాకాలం ప్రారంభమయ్యే నాటికి మొక్కలు నాటడానికి వీలుగా అన్ని శాఖలు ముందుగానే స్థలాలను గుర్తించి, తగిన ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవేస్, =ఒడీ ఆధ్వర్యంలో రహదారుల వెంబడి మొక్కలు నాటే కార్యక్రమం జరగాలన్నారు. మొక్కలు నాటడంతో పాటు, వాటిని సంరక్షించే బాధ్యతను కూడా అధికారులు తీసుకోవాలన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్, ఇండస్ట్రీస్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ (గ్రా=), =ఒడీ, నేషనల్ హైవేస్, హార్టికల్చర్ మరియు ఫారెస్ట్ వంటి అన్ని ప్రభుత్వ శాఖలకు లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, వాటిని సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఎఫ్ఓ శ్యామల, డ్వామా పిడి మాధవి, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సేతానం ఉరికి.. సర్కారే తలారి



ఆదిలాబాద్ అన్నదాత తెలంగాణకు ఏదో చెప్పాలనుకున్నాడు. ఆ అమరుడైన దేవ్‌రావు ఇంతకీ మనకేం చెప్పాలనుకున్నాడు..? చెట్టుపై వాలిన పిట్ట ప్రాణాలకు ప్రమాదమొచ్చిందని చెప్పదలుచుకున్నాడా? పంట పొలాల్లో మిడతల దండు మాటేసిందని మనలందరినీ హెచ్చరించదలిచాడా? ఇదేదో తెలిపేందుకే, దేవ్‌రావు బలవన్మరణానికి బ్యాంకును వేదికగా చేసుకున్నాడు. తెలంగాణ నేల మీద అన్యాయంపై తిరుగుబాటు అనేది చారిత్రక సహజత్వం. భోళాతనం, బెబ్బులి గుణం రెండూ ఒకే ఒంట్లో ఒదిగి ఉండే మనుషుల సమూహం తెలంగాణ. ఆ స్వభావంతోనే దేశంలోనే వైవిధ్యమైన చరిత్రను తెలంగాణ సొంతం చేసుకున్నది. మరీ ముఖ్యంగా మన రైతాంగానిది రాజీలేని జీవన సౌందర్యం. సద్ది మూటల్లో ఉద్యమాలను బతికించడం దగ్గరి నుంచి, స్వయం పాలనలో సిరులను పండించడం వరకు ఇక్కడి మట్టి మనుషులది ఒడువని చరిత్ర. నిజానికి రైతు సహజ సిపాయి కదా! అపాయాలపై, వైపరీత్యాలపై పరిపూర్ణమైన అవగాహన కలిగినవాడు. మట్టికి, మేఘానికి మధ్య, నీటికి, విత్తుకు నడుమ అడ్డంపడే కంచెలపై సంపూర్ణ జ్ఞానం రైతులకు ఉంటుంది. ఈ సహజ సిపాయి, అసహజ మరణాన్ని ఆహ్వానించడం వెనుక ఏ ఆవేదనాగ్ని ఉంటుందో తెలంగాణకు గతానుభవం నేర్పించే ఉన్నది. వ్యవస్థలపై విశ్వాసం ఆవిరైనప్పుడు, చావులోనూ సందేశాన్ని, ధిక్కారాన్ని ప్రదర్శించే సమాజం తెలంగాణ. పదేండ్ల కిందట ఊర్ల మెడకు వేలాడిన ఉరితాళ్లు, పురుగుల డబ్బాలు మోగించిన చావు మేళాలు స్వయం పాలనలో మాయమవ్వడంతో చాలామంది యాది మరిచారు. కానీ, దేవ్‌రావు ఆత్మహత్యలో నాటి మరణ మృదంగం మళ్లీ చాటింపు వేసింది. కాంగ్రెస్ సర్కార్ మోసాన్ని బ్యాంకులోనే బట్టలిప్పి నగ్నంగా నిలబెట్టి, ఊపిరి వదిలిన దేవ్‌రావు ఉదంతం జరిగి 24 గంటలు కూడా గడవకముందే, అదే ఆదిలాబాద్ జిల్లాలో రాథోడ్ గోకుల్ అనే మరో గిరిజన రైతు రుణఘాతానికి రాలిపోయాడు. ఇలా రేవంత్ రెడ్డి సర్కార్ ఏడాది పాలనలో 406 మంది రైతులు బలవన్మరణానికి బలైపోవడం ఎంత దారుణం? ఏడాదిలోనే తెలంగాణ ఎద పగలడం ఆవేదన కలిగిస్తున్నది. వాస్తవానికి ఆత్మహత్యలు లేని తెలంగాణనే కాదు, దేశం అవసరాలకూ ఆదరువుగా రాష్ట్రాన్ని నిలబెట్టింది కేసీఆర్ ప్రభుత్వం. వ్యవసాయంలో విశ్వాసాన్ని పండించి, పల్లెల్లో పండుగల ప్రభంజనం సాకారం చేసింది. కేసీఆర్ ప్రభుత్వం రగిలించిన వ్యవసాయ విప్లవం వల్ల 2014కు మునుపు కోటి ఎకరాల్లో కూడా పొడవని విత్తులు, 2023 నాటికి 2.68 కోట్ల ఎకరాల్లో పచ్చని పంటగా విస్తరించింది. రాష్ట్ర ఏర్పాటు నాడు 68 లక్షల టన్నుల వరి ధాన్యం మాత్రమే ఉత్పత్తి అయితే, 2023 నాటికి 350 లక్షల టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి జరిగి, దేశంలోనే రికార్డ్‌ను మన రాష్ట్రం నమోదు చేసింది. తడి ఎండి తంగేడు పూల చెట్లు కూడా మొలవని ఎడారుల్లా మారిన పొలాలు, ఆకు పచ్చని పైటను తొడుక్కోవడం వెనుక కేసీఆర్ సర్కార్ పడ్డ శ్రమ ఇప్పుడు చాలామందికి అర్థమవుతున్నది. ఈ ప్రభుత్వం మా కోసమే అనే విశ్వాసం కలిగిస్తే, రైతులు రత్నాలు పండిస్తారు. అదే అన్నదాతలకు ఇది సవతి తల్లి ప్రేమ చూపుతున్న సర్కార్ అనేది మదిలో పడితే, ఒడ్డున పడ్డ చేపలా విలవిలలాడిపోతారు. ప్రేమగల్ల ప్రభుత్వానికీ, మోసకారి సర్కార్‌కు మధ్య వ్యత్యాసాన్ని నేడు తెలంగాణ రాష్ట్రం కండ్లారా చూస్తున్నది. 24 గంటల ఉచిత విద్యుత్తు కోసం రూ.36,899 కోట్లు, రైతుబంధు కోసం రూ.73 వేల కోట్లు, బీమా కోసం 6,861 కోట్లు, వరిధాన్యం కొనుగోలు కోసమే 1,34,768 కోట్లు, ఇతర పంటల సేకరణకు రూ.11,439 కోట్లు, విత్తనాల ఎరువుల రాయితీకి రూ.983 కోట్లు, రుణమాఫీ అమలుకు రూ.30 వేల కోట్లు ఇలా ఖజానాను రైతాంగానికి వెన్నెముకగా నిలబెట్టింది కేసీఆర్ ప్రభుత్వం. సాగు నీటికి ఊటబాయిలా రాష్ట్రాన్ని మార్చేందుకు రూ.1,76,000 కోట్లు ఖర్చుచేసింది. కేసీఆర్ సర్కార్ తీసుకున్న ఎన్నో సాహసోపేత చర్యల వల్ల రైతుల కన్నీరు ఆగి, రాష్ట్రం పంటను కన్నది. పదేండ్లలో విభజన సమస్యలు, కరోనా, పెద్దనోట్ల రద్దు, కేంద్ర కొర్రీలు ఇలా ఎన్నో అవాంతరాలు సలుపుతున్నా, బీఆర్ఎస్ ప్రభుత్వం, తన భుజానికెత్తుకున్న నాగలిని కిందకి దించనేలేదు. ఇవన్నీ గతంలో రాసినా, చెప్పినా ఎందుకో చాలామంది చెవికెక్కకపోయేది. కానీ, ఏడాది గడిచాక, విశ్వాస ఘాతుకానికి అలవోకగా ఒడిగతున్న రేవంత్‌రెడ్డి సర్కార్ తీరును రుచి చూసిన తర్వాత, నేడు అందరికీ మనసున పడుతున్నది. కాంగ్రెస్ సర్కార్ నమ్మబలికిన రుణమాఫీ గ్రామాల్లో ముప్పై శాతం కూడా కాక, రైతు భరోసా అసలుకే రాక, సర్వేలు, డిక్లరేషన్ ఫారమ్‌ల డ్రామాలు చూడలేక రైతుల గుండెలు మండుతున్నాయి. రైతులు ఏ ఉపద్రవాన్నైనా ఎదుర్కొంటారు కానీ సర్కార్ వెన్నుపోటును అసలుకే జీర్ణించుకోలేరు. అందువల్లనే రాష్ట్ర రైతాంగం రగిలిపోయింది. ఏడాది ఎగ్గొట్టి, స్థానిక సంస్థల ఎన్నికల కోసం కొర్రీలతో రైతులు, వ్యవసాయ కూలీలకు రైతు భరోసా అందిస్తామంటున్నారు. ఉపాధి హామీ ప్రకారం 29 లక్షల జాబ్ కార్డు దారులకు ఎలాంటి భూమి లేదని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ 20 రోజుల పనిదినాల నిబంధన పేరిట 19 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసాను ఎగ్గొట్టే ఎత్తులు వేస్తున్నారు. ఇట్లా అన్ని హామీలకు కొర్రీలు పెడుతూ, కాంగ్రెస్ పార్టీ సర్కార్ ఎన్నికల కోసం కాకమ్మ కథలు వల్లిస్తూనే ఉన్నది. ఒక మెతుకు చేతిలోకి తీసుకొని, బువ్వ ఉడికిందో లేదో చెప్పేసే వ్యవసాయదారులు, ఏడాది ఎగవేతల ఏలుబడిని అనుభవించిన తర్వాత రేవంత్ రెడ్డి సర్కార్‌ను ఇంకా విశ్వసిస్తారా? అసలు మాయముంతెరగని విన్యాసాల సర్కార్ అని అర్థమైపోయిన తర్వాత అన్నదాతలకు భరోసా ఎలా కలుగుతుంది? గ్యారెంటీలే కాదు నీటి కటకట, ఎరువుల కొరత ఇలా ఎన్నో ఇక్కట్లను ఈ ఏడాది అందరూ చవిచూశారు. పైగా ఆలంపూర్ నుంచి ఆదిలాబాద్ వరకు ఫార్మాల పేరిట, రకరకాల కారణాలు చెప్పి, రైతుల భూములకే ఎసరు పెట్టే ప్రయత్నాలు తీవ్రమయ్యాయి. నిన్నటికి నిన్న నాగర్‌కర్నూల్ జిల్లా మైలారంలో మైనింగ్ ముప్పును ఎదిరించినందుకు గ్రామస్థులందరినీ అరెస్ట్ చేశారు. వారికి అండగా నిలబడిన పౌర హక్కుల సంఘాల నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డిది నియంత సర్కార్ అని బీఆర్ఎస్ మాత్రమే కాదు హక్కుల సంఘాలు సైతం ఈసడించుకుంటున్నాయి. వీటన్నింటికి పరాకాష్ఠగా గోదావరి, కృష్ణా జలాలను తెలంగాణ రైతులకు దూరం చేసే పన్నాగాలు పన్నుతున్నారు. కాళేశ్వరంపై ఏడాది కాలంగా జరుగుతున్న దాడి, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలపై నిర్లక్ష్యం వెనుక హస్తం సర్కార్‌ను పురిగొల్పుతున్న అదృశ్య హస్తం మరొకటి ఉన్నదని అర్థమైపోతున్నది. ఎందుకిదంతా? ఎవరి కోసం ఈ పనులన్నీ? రైతులు రాలిపోతుంటే, సింగపూర్ రంగుల లోకం కథలు చెప్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ తీరు దారుణం. తెలంగాణ ప్రాధాన్య రంగాలను పండబెడుతూ, ఊహల్లో ఊరేగమంటున్న కాంగ్రెస్ సర్కార్ విధానం విడ్డూరంగా ఉన్నది. రైతులు, విద్యార్థుల బలవన్మరణాలు, అక్రమ అరెస్టులు, ఎన్‌కౌంటర్లు ఇలా తెలంగాణను మళ్ళీ దారి తప్పిస్తున్నారు. సర్కారే సేతానం ఉరికి తలారి పాత్ర పోషిస్తుండటం ప్రజలలో వేదనాగ్నిని రాజేస్తున్నది. ఇవన్నీ చూసిన తర్వాత రాబోయే రోజుల్లో రైతులకు, రాష్ట్రానికి మరింత ముప్పు పొంచి ఉన్నదనేది అర్థమైపోతున్నది. బహుశా మనల్నందరినీ మేల్కొనమని హెచ్చరించేందుకే కాబోలు, బ్యాంక్ సాక్షిగా రైతు దేవ్‌రావ్ కన్నుమూశాడేమో? కాంగ్రెస్ సర్కార్ నమ్మబలికిన రుణమాఫీ గ్రామాల్లో ముప్పై శాతం కూడా కాక, రైతు భరోసా అసలుకే రాక, సర్వేలు, డిక్లరేషన్ ఫారమ్‌ల డ్రామాలు చూడలేక రైతుల గుండెలు మండుతున్నాయి. రైతులు ఏ ఉపద్రవాన్నైనా ఎదుర్కొంటారు కానీ సర్కార్ వెన్నుపోటును అసలుకే జీర్ణించుకోలేరు. అందువల్లనే రాష్ట్ర రైతాంగం రగిలిపోయింది. ఉపాధి హామీ ప్రకారం 29 లక్షల జాబ్ కార్డు దారులకు ఎలాంటి భూమి లేదని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ 20 రోజుల పనిదినాల నిబంధన పేరిట 19 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసాను ఎగ్గొట్టే ఎత్తులు వేస్తున్నారు. ఇట్లా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోసం కాకమ్మ కథలు వల్లిస్తూనే ఉన్నది.

# బార్లీ గింజలతో నీళ్లను ఇలా తయారు చేసి తాగండి చెప్పలేనన్ని లాభాలు కలుగుతాయి

ఆరోగ్యంగా ఉండేందుకు అందరూ రకరకాల మార్గాలను అనుసరిస్తున్నారు. ఆరోగ్యవంతమైన ఆహారం తినడంతోపాటు రోజూ యోగా లేదా వ్యాయామం చేయడం, వేళకు నిద్రపోవడం చేస్తున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తే ఎలాంటి వ్యాధులు రాకుండా 100 ఏళ్లు జీవించవచ్చని చాలా మందికి అర్థం అవుతోంది. అందుకనే ఆరోగ్యకరమైన మార్గాల వైపు చూస్తున్నారు. అయితే శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకునేందుకు పలు రకాల ఆహారాలు కూడా ఎంతగానో దోహదపడతాయి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల మనకు అనేక విధాలుగా మేలు జరుగుతుంది. అయితే అలాంటి ఆహారాలు మనకు అందుబాటులోనే ఉన్నాయి. కానీ చాలా మందికి వాటి గురించి తెలియదు. వాటిల్లో బార్లీ గింజలు కూడా ముఖ్యమైనవే అని చెప్పవచ్చు.

### మలబద్దకం తగ్గుతుంది..

బార్లీ గింజలు మనకు మార్కెట్‌లో లభిస్తాయి. వీటిని బీర్ తయారీకి ఉపయోగిస్తారని అందరికీ తెలిసిందే. అయితే బార్లీ గింజలను నీటిలో మరిగించి ఆ నీళ్లను రోజూ తాగుతుంటే ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. బార్లీ గింజలను గుప్పెడు తీసుకుని 2 గ్లాసుల నీటిలో వేసి మరిగించాలి. అనంతరం ఈ నీళ్లను వడకట్టి ఒక గ్లాస్ మోతాదులో రోజూ ఉదయం, సాయంత్రం తాగాలి. రెండు సార్లు తాగలేమని అనుకునేవారు రోజుకు 1 గ్లాస్ తాగవచ్చు. బార్లీ గింజల నీళ్లు చప్పగా ఉంటాయి. కనుక రుచి కోసం ఆ నీటిలో తేనె, నిమ్మరసం వంటివి కలిపి కూడా తాగవచ్చు. ఇలా బార్లీ గింజల నీళ్లను తాగితే అనేక లాభాలను పొందవచ్చు. బార్లీ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. దీంతో రోజూ సుఖ విరేచనం అవుతుంది.



### హార్ట్ ఎటాక్ రాదు..

బార్లీ గింజల నీళ్లను తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఈ నీళ్లను రోజూ తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. దీంతో శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకోవచ్చు. బార్లీ గింజల నీళ్లను సేవిస్తుంటే రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్ రాకుండా కాపాడుకోవచ్చు. అలాగే ఈ నీళ్లను సేవిస్తుండడం వల్ల షుగర్ లెవల్స్‌ను కూడా తగ్గించుకోవచ్చు. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి బార్లీ నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. రోజూ తాగితే ఎంతగానో ఫలితం ఉంటుంది.

# ట్రంప్ ప్రకంపనలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండో విడత అధికార పగ్గాలను చేపట్టిన తొలి రోజే తన పాలన ఎలా ఉండబోతున్నదో రుచి చూపించారు. అదుపు తప్పి అదే పనిగా పేలుతున్న తుపాకీలోంచి తూటాలు వెలువడినట్టుగా ఆయన అధ్యక్ష ఫర్మానాలను శరపరంపరగా వెలువరించారు. ఒకటి కాదు, రెండు కాదు 78 ఫర్మానాలు. బరబరా వాటిపై సంతకాలు గెలికేసి, 'తాంబూలాలు ఇచ్చేశాను ఇక తన్నుకు చావండి' అన్నట్టుగా పెన్నులను సభికుల పైకి విసిరేశారు. ఒక్కో ఫర్మానా ఒక్కో సంచలనం. అన్నీ సుదూర పర్యవసానాలు కలిగినవే. ముఖ్యంగా భారతీయులకు ప్రత్యేకించి విపత్కరమైనవి కూడా వాటిలో ఉన్నాయి. అందులో అత్యంత కీలకమైంది జన్మతః పౌరసత్వ రద్దు నిర్ణయం. డజన్ల కొద్దీ జారీచేసిన ఫర్మానాల్లో అమెరికాను అంతర్గతంగానూ, బయటి ప్రపంచాన్ని అతలాకుతలం చేసేవి చాలానే ఉన్నాయి. అమెరికా పూర్వవైభవ పునరుద్ధరణ నినాదంతో గెలిచిన ట్రంప్ శరణార్థులను ప్రత్యేకించి లక్ష్యంగా చేసుకుంటారనే అనుమానాలు నిజమయ్యాయి. ప్రస్తుతానికి వారి ప్రవేశాన్ని తాత్కాలికంగా స్థగితం చేశారు. మెక్సికో సరిహద్దులకు సైన్యాన్ని తరలించి మరీ కట్టుదిట్టం చేశారు. ప్యారిస్ పర్యావరణ ఒప్పందం నుంచి, ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి ఉపసంహరించుకుంటూ తీసుకున్న నిర్ణయం తీవ్ర విమర్శలకు గురవుతున్నది. ఇది విశ్వవేదికలపై సభ్యదేశంగా అమెరికా తన బాధ్యతల నుంచి తప్పుకోవడం తప్ప మరోటి కాదు. మగ, ఆడ తప్ప మూడో లింగమనేది గుర్తించబోమనేది మరో తిరోగామి చర్య. అమెరికా సామాజికంగా సాధించిన ముందంజను ఇది నిర్వీర్యం చేస్తుంది. ఇండియా సహా బ్రిక్స్ దేశాలు డాలర్‌ను పక్కన పెట్టే ఆలోచనను ఆచరణలో పెడితే వంద శాతం టారిఫ్ పెంచుతాననేది మరో దుందుడుకు నిర్ణయం. వీటన్నిటి వల్ల భారత్ స్టాక్ మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం పడి ఒక్కరోజే లక్షల కోట్ల సంపద ఆవిరి కావడం గమనార్హం. ట్రంప్ తీసుకున్న తీవ్ర నిర్ణయాలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు చైనా, యురోపియన్ యూనియన్ ట్రంప్ టారిఫ్ బెదిరింపులను తప్పుబట్టాయి. అవి రక్షణవాద వాణిజ్య విధానాల కిందకు వస్తాయని విమర్శించాయి. ఇంకోవైపు అనేక ఫర్మానాల్లోని అంశాలు అసలు అధ్యక్ష కార్యనిర్వాహక పరిధిలోకి రావనే మాట కూడా న్యాయనిపుణుల నుంచి వినిపిస్తున్నది. ఉదాహరణకు దాదాపు వందేండ్లకు పైగా అమల్లో ఉన్న జన్మతః పౌరసత్వ సంప్రదాయాన్ని తోసిపుచ్చుతూ తీసుకున్న నిర్ణయం న్యాయ పరిశీలనలో నిలవగలదా? అనేది ప్రశ్న. ఈ సరికే హక్కుల సంఘాలు కేసులు వేయడం గమనార్హం. ఒకప్పుడు అమెరికా ఐసోలేషనిస్టు విధానాలు అనుసరిస్తూ ఒంటికొమ్ము సొంటికాయలా ప్రపంచ పరిణామాలకు దూరంగా ఉండిపోయేది. కానీ రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత అగ్రరాజ్యంగా, ఆర్థిక, సైనికశక్తిగా ఎదగడంతో భూమి మీదగల సమస్త దేశాలతో అనుబంధం పెనవేసుకుపోయింది. వాణిజ్య ప్రయోజనాల కోసం దానిని బలిచేయడం సమర్థనీయం కాదు. ప్రపంచ శాంతి, సమృద్ధిలో అమెరికా తనవంతు సానుకూల పాత్ర పోషించాల్సి ఉన్నది.

# అమెరికాలో భారతీయం ఆగమాగం!



అమెరికా సంయుక్త రాష్ట్రాలు. ఏకైక అగ్రరాజ్యం పేరు ఇది. అనేక జాతుల సమాహారంగా ఇది విలసిల్లుతున్నది. 'వలసొచ్చిన వారి దేశం'గా దీనికి మరో పేరున్నది. జర్మనీ నుంచి అమెరికా వచ్చి స్థిరపడిన ఒక కుటుంబ వారసుడు డొనాల్డ్ ట్రంప్ దేశాధ్యక్షుడిగా రెండోసారి జనవరి 20న ప్రమాణం చేయడంతో ప్రపంచంలో అతి గొప్ప ప్రజాస్వామ్యంగా, ఉదారవాద రాజ్యంగా అమెరికాకు ఉన్న పేరు మరింతగా బలహీనపడటానికి బలమైన బీజం పడింది. అమెరికా గడ్డపై పుట్టిన వారందరికీ పౌరసత్వం ఇచ్చే (రాజ్యాంగ సవరణ ద్వారా వచ్చిన) చట్టాన్ని ట్రంప్ రద్దు చేయడం అమెరికా ఒక దేశంగా అవతరణకు దారితీసిన ప్రజాతంత్ర మానవతా మూల సూత్రాలకు విరుద్ధం. డొనాల్డ్ ట్రంప్ దేశాధ్యక్షుడిగా కిందటేడాది నవంబర్ మొదటి వారంలో ఎన్నికైనప్పటి నుంచీ ప్రపంచ ప్రజల్లో ముఖ్యంగా భారతీయుల్లో ఏర్పడిన భయాందోళనలు నిజమైనవేనని తేలిపోయింది. అమెరికా వచ్చి స్థిరపడేవారిలో మొదటి రెండు స్థానాల్లో ఉన్న భారతీయులకు ట్రంప్ ఆదేశాలు శరాఘాతంగా మారుతున్నాయి. ప్యారిస్ పర్యావరణ పరిరక్షణ ఒప్పందం, ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి వైదొలగడం, బ్రిక్స్ దేశాల సరుకులపై నూరు శాతం సుంకాల ప్రతిపాదన సహా మొదటిరోజే 26 ఆదేశాలు ట్రంప్ జారీచేసి భయోత్పాతం సృష్టించారు. మొత్తం 42 అధ్యక్ష 'ఆదేశాల'తో ఇతర దేశాల ప్రజలను బెంబేలెత్తించారు. పూర్వ అధ్యక్షుడు జో బైడెన్ గతంలో ఇచ్చిన 78 ఆదేశాలను రద్దు చేసి కొత్త 'ఇనుప తెర' పాలనకు తెరతీశారు. దాదాపు వందేండ్ల క్రితం ట్రంప్ పూర్వీకుల దేశం జర్మనీలో అవతరించిన నియంత అడాల్ఫ్ హిట్లర్ పోకడల దిశగా నేడు అమెరికా పయనిస్తున్నదా? అనే అనుమానం ఆయన తాజా నిర్ణయాలను బట్టి కలుగుతున్నది. 18వ శతాబ్దం చివరలో మానవాళికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాల విలువను చాటిచెప్పిన ఫ్రెంచ్ విప్లవానికి స్ఫూర్తినిచ్చిన స్వాతంత్ర్య సమరం సాగిన అమెరికాలోనే ఇలాంటివి జరుగుతున్నాయా? ఇంతటి అమానవీయ నిర్ణయాలకు, చర్యలకు అవకాశాల 'స్వర్గం' అమెరికా ఎలా వేదిక అవుతున్నది? అసలు ట్రంప్ నిర్ణయాలు, ఆదేశాలు న్యాయ పరీక్షకు నిలుస్తాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మానవాళి ఆలోచనల రూపురేఖలు మారడానికి దోహదం చేసిన 19వ శతాబ్దపు రాజనీతి తత్వవేత్త కారల్ మార్క్స్ అమెరికా భవితవ్యం గురించి వేసిన అంచనా తప్పేమో అనే సంశయం కలుగుతున్నది. 'ఎలాంటి చారిత్రక మోతబరువు లేని అమెరికా ఎప్పటికీ మెరుగైన రాజ్యంగా మనగలుగుతుంది. ఐరోపా దేశాలకు అలాంటి అవకాశం లేదు' అంటూ ఆయన ఒక వ్యాసంలో అభిప్రాయపడ్డారు. అమెరికా మొదటి నుంచీ ఐరోపా దేశాలకు చెందిన శ్వేత జాతీయుల రాకను ఎక్కువ ఆహ్వానించింది. అమెరికాలో కొన్నేండ్లు నివసించాక శ్వేత జాతేతరులకు పౌరసత్వం పొందే అవకాశం 20వ శతాబ్దం ప్రథమార్ధంలో మాత్రమే అనేక న్యాయ పోరాటాల ద్వారా వచ్చింది. భారత సంతతికి చెందిన తొలి వ్యక్తి భగత్‌సింగ్ థిండ్‌కు సుదీర్ఘ న్యాయ పోరాటం తర్వాత 1935లో అమెరికా కాంగ్రెస్ శాసనం ద్వారా పౌరసత్వం లభించింది. అయితే, డాక్టర్లు, ఇంజినీర్ల వంటి నిపుణుల అవసరం పెరగడంతో 1965లో ప్రెసిడెంట్ లిండన్ జాన్సన్ పాలనలో ఇతర దేశాల వారి రాకకు అడ్డంకులుగా ఉన్న నిబంధనలను అమెరికా సర్కారు తొలగించింది. అప్పటి నుంచి భారతీయ వైద్యులు, ఉన్నత ప్రతిభాపాటవాలున్న నిపుణులు అమెరికా వెళ్లి స్థిరపడటం వేగం పుంజుకున్నది. 1990ల చివరలో బాగా ఊపందుకున్న ఐటీ విప్లవంతో విదేశీ కంప్యూటర్ సైన్స్ నిపుణులకు అమెరికాలో డిమాండ్ పెరిగింది. దీంతో భారతీయులు పెద్ద సంఖ్యలో అగ్రరాజ్యం పోయి అక్కడ శాశ్వత నివాసం ఉండటానికి హెచ్-1బీ వీసాలు, గ్రీన్‌కార్డ్ చివరికి పౌరసత్వం ఉపయోగపడుతున్నాయి. విదేశీ నిపుణులకు జారీ చేసే హెచ్-1బీ వీసాల్లో నాలుగింట మూడొంతులు భారతీయ ప్రొఫెషనల్స్‌కే దక్కడం ఆనవాయితీగా మారింది. అలాగే అమెరికాలోని వందల విశ్వవిద్యాలయాల్లో చదువుకొనే అంతర్జాతీయ విద్యార్థుల్లో సైతం సింహభాగం భారతీయులే కావడంతో అట్లాంటిక్ మహా సముద్రం ఆవల ఉన్న ఈ విశాల దేశం భారతీయులకు ముఖ్యంగా తెలుగువారికి రెండో గమ్యస్థానంగా అవతరించింది. ఎక్కువ మంది హెచ్-1బీ వీసా కింద వెళ్లిన భారతీయులు, ఇతర దేశాల ఉద్యోగుల దంపతులకు గ్రీన్‌కార్డ్ పౌరసత్వం రావడానికి ముందు అమెరికాలో పుట్టిన పిల్లలకు ఆటోమేటిక్‌గా పుట్టుకతో (జన్మతః) వచ్చేది. ఇప్పుడు ఈ వెసులుబాటును ట్రంప్ రద్దు చేయడం అమానవీయ చర్యగా పరిగణిస్తున్నారు. అమెరికా సంపద సృష్టిలో జనాభాలో ఒకటిన్నర శాతం భారతీయుల కృషి ఉన్నది. 1960ల్లో అమెరికా వీసా విధానాలు సరళతరం కావడం నుంచీ ఇప్పటివరకూ ఇండియా నుంచి అమెరికాకు విద్యార్థులు, ఉద్యోగులు సహా అన్నిరకాల జనం వలసలు పెరగడంతో దాదాపు 35 కోట్లున్న అమెరికా జనాభాలో వారి శాతం 1.47 శాతానికి (దాదాపు 50 లక్షల మంది) పెరిగింది. అమెరికాలో అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఒకటైన జార్జియా నగరం అట్లాంటాలోని ప్రతి ఐదుగురు డాక్టర్లలో ఒకరు భారతీయుడు ఉన్నాడంటే భారతీయుల వలసలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

# డయాబెటిస్ ఉందా అయితే ఈ పండ్లను తినండి షుగర్ దెబ్బకు దిగి వస్తుంది



ప్రస్తుత తరుణంలో చాలా మంది డయాబెటిస్ బారిన పడుతున్నారు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ చాలా మందికి వస్తోంది. అస్తవ్యస్తమైన జీవన విధానం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. నిత్యం ఉరుకుల పరుగుల బిజీ జీవితం కారణంగా ఆందోళన బారిన పడుతున్నారు. దీంతోపాటు ఒత్తిడి కూడా తీవ్రంగా ఉంటోంది. ఇవి డయాబెటిస్ వచ్చేందుకు కారణాలు అవుతాయి. అలాగే ఆహారపు అలవాట్లు కూడా డయాబెటిస్ వచ్చేందుకు మరొక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అయితే షుగర్ వచ్చినవారు డాక్టర్ సలహా మేరకు మందులను వాడడంతోపాటు ఆహారపు అలవాట్లను కూడా మార్చుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా పలు రకాల పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇక ఆ పండ్లు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### బెర్రీలు..

బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు, బ్లాక్ బెర్రీలు తదితర బెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా తక్కువగానే ఉంటుంది. అంటే ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అంత త్వరగా పెరగవన్నమాట. కనుక ఈ బెర్రీ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. డయాబెటిస్‌ను అదుపులోకి తేవచ్చు. అలాగే రోజుకు ఒక యాపిల్ పండును తినడం వల్ల కూడా షుగర్ తగ్గుతుంది. యాపిల్ పండ్లలో సాల్యుబుల్ ఫైబర్ ఉంటుంది. ఇది షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. కనుక షుగర్‌ను తగ్గించేందుకు యాపిల్ పండ్లను కూడా తినవచ్చు.

### చెర్రీ పండ్లు..

పియర్స్ అనే పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణం అయ్యేందుకు సమయం పడుతుంది. కనుక ఈ పండ్లను తింటున్నా కూడా షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. అలాగే నారింజ, గ్రేప్ ఫ్రూట్, నిమ్మ వంటి పండ్లను కూడా తింటుండాలి. ఈ పండ్లలో విటమిన్ సి, సాల్యుబుల్ ఫైబర్ అధికంగా ఉంటాయి. కనుక ఈ పండ్లను తింటే షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. అలాగే చెర్రీ పండ్లను కూడా తినవచ్చు. ఇవి తియ్యగా ఉంటాయి కానీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ తక్కువగానే ఉంటుంది. ఈ పండ్లను తినడం వల్ల ఇన్సులిన్‌ను శరీరం మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గుతాయి.

### కివి పండ్లు..

పీచ్ అనే పండ్లలో ఫైబర్, విటమిన్లు అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు ఎంతగానో దోహదం చేస్తాయి. కాబట్టి ఈ పండ్లను తింటున్నా కూడా డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. అదేవిధంగా ప్లమ్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. అలాగే షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు కివి పండ్లను కూడా తినవచ్చు. ఈ పండ్లలో కార్బొహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఇవి తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. కనుక షుగర్ పేషెంట్లకు ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. అలాగే ద్రాక్షలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా షుగర్‌ను తగ్గించుకోవచ్చు. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. ఇలా పలు రకాల పండ్లను తరచూ తింటుంటే డయాబెటిస్ అదుపులో ఉంటుంది.

# డాలర్లకు భారీ డిమాండ్ ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపీ విలువ

**84.88 వద్దకు పతనం**

**మరో 5 పైసలు క్షీణించిన విలువ**



డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ అంతకంతకూ పడిపోతూనే ఉన్నది. గురువారం మరో 5 పైసలు దిగజారి ఫారెక్స్ మార్కెట్‌లో ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకుతూ 84.88 వద్దకు క్షీణించింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరల్లో పెరుగుదల, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణలు, దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాలు.. రూపీని ఒత్తిడికి గురిచేశాయి. ఈ క్రమంలోనే విదేశీ బ్యాంకులు, దిగుమతిదారుల నుంచి డాలర్లకు భారీగా డిమాండ్ కనిపించింది. నిజానికి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్ట్ ట్రంప్ విజయం సాధించిన దగ్గర్నుంచి కరెన్సీ మార్కెట్‌లో డాలర్ పరుగులు మొదలయ్యాయి. ఇదే సమయంలో ఇతర దేశాల కరెన్సీల పతనం కూడా ఆరంభమైంది. ముఖ్యంగా ఆసియా దేశాల్లోని అన్ని కరెన్సీల విలువ క్రమేణా పడిపోతున్నదని ఫారెక్స్ ట్రేడర్లు గుర్తుచేస్తున్నారు. బ్రిక్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా) సభ్య దేశాలపై 100 శాతం సుంకాల పెంపు ఉంటుందని ట్రంప్ హెచ్చరించడమే కారణం అంటున్నారు.

**మూడు రోజుల్లో 27 పైసలు..**

గడిచిన 4 రోజుల్లో 3 రోజులూ రూపీ నష్టాలకే పరిమితమైంది. మిగతా ఆ ఒక్కరోజు ఎక్కడిదక్కడే ఉన్నది. ఇక ఈ మూడు రోజుల ట్రేడింగ్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 27 పైసలు కోల్పోవడం గమనార్హం. సోమవారం ఒక్కరోజే 20 పైసలు క్షీణించగా, బుధ, గురువారాల్లో మరో 7 పైసలు పతనమైంది. భారతీయ క్యాపిటల్ మార్కెట్ల నుంచి తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నట్టు ఫారెక్స్ ట్రేడర్లు చెప్తున్నారు. మరోవైపు కరిగిపోతున్న దేశంలోని ఫారెక్స్ రిజర్వులు సైతం పరిస్థితుల్ని మరింతగా దిగజార్చుతున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 28న 704.885 బిలియన్ డాలర్లతో ఆల్‌టైమ్ హైలో ఉన్న ఫారెక్స్ రిజర్వులు.. గత నెల 22న 656.582 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. దాదాపు రెండు నెలల్లో 48.30 బిలియన్ డాలర్లు హరించుకుపోయాయి.

**ఇట్లయితే ఎదురు దెబ్బే...**

జీడీపీ వృద్ధిరేటు పతనం.. రూపాయి మారకం విలువ క్షీణత.. పెట్టుబడుల ఉపసంహరణలు.. దేశంలో ప్రమాద ఘంటికల్నే మోగిస్తున్నాయి. రూపాయి నష్టాలు.. దేశీయ దిగుమతుల్ని భారం చేస్తుండగా, ద్రవ్యోల్బణాన్ని కూడా ఎగదోస్తున్నది. ఇప్పటికే ఆర్బీఐ వడ్డీరేట్లను గరిష్ఠ స్థాయిల్లోనే ఉంచుతున్నది. ఇప్పుడు రూపీ తీరు.. ఇకపైనా వడ్డీరేట్ల కోతలకు వీల్లేకుండా చేస్తున్నది. ఇదే జరిగితే ఆయా రంగాల్లో వృద్ధి క్షీణించినట్లే.

# పడకేసిన పారిశ్రామికోత్పత్తి

## అక్టోబర్‌లో 3.5 శాతానికే పరిమితమైన వృద్ధి




దేశీయ పారిశ్రామిక రంగం మళ్లీ పడకేసింది. గనులు, విద్యుత్, తయారీ రంగాలు నిరాశాజనక పనితీరు కనబర్చడంతో అక్టోబర్ నెలలో పారిశ్రామిక వృద్ధి 3.5 శాతానికి పరిమితమైంది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 11.9 శాతంతో పోలిస్తే భారీగా తగ్గినట్లు కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. దేశవ్యాప్తంగా గనుల్లో ఉత్పత్తి గణనీయంగా పడిపోవడంతో మొత్తం పారిశ్రామిక ప్రగతిపై ప్రతికూల ప్రభావం చూపింది. క్రితం ఏడాది ఇదే నెలలో 13.1 శాతం వృద్ధిని నమోదు చేసుకున్న గనుల రంగం అక్టోబర్ నెలకుగాను 0.9 శాతానికి పరిమితమైంది. అలాగే తయారీ రంగం కూడా 10.6 శాతం నుంచి 4.1 శాతానికి పరిమితమైంది. దీంతోపాటు విద్యుత్ ఉత్పత్తి కూడా 20.4 శాతం నుంచి 2 శాతానికి పడిపోయింది. 2023 అక్టోబర్ నెలలో 21.7 శాతం వృద్ధిని నమోదు చేసుకున్న క్యాపిటల్ గూడ్స్ రంగం ఈసారికిగాను 3.1 శాతానికి పరిమితమైంది. కన్స్యూమర్ నాన్-డ్యూరబుల్ రంగ వృద్ధి 2.7 శాతానికి పరిమితమైంది. క్రితం ఏడాది ఇది 9.3 శాతంగా నమోదైంది. కానీ, వినియోగదారుల మన్నికైన వస్తువుల ఉత్పత్తి విభాగం 5.9 శాతం వృద్ధిని కనబరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-అక్టోబర్ మధ్యకాలంలో పారిశ్రామిక వృద్ధి 4 శాతంగా నమోదైంది. క్రితం ఏడాది ఇది 7 శాతంగా ఉన్నది.

**శాంతించిన ధరల సూచీ...**

గత కొన్ని నెలలుగా రికార్డు స్థాయిలో దూసుకుపోయిన ధరల సూచీ ఎట్టకేలకు శాంతించింది. నవంబర్ నెలలకుగాను రిటైల్ ద్రవ్యోల్బణం 5.48 శాతంగా నమోదైంది. అక్టోబర్ నెలలో నమోదైన 6.21 శాతంతో పోలిస్తే తగ్గుముఖం పట్టింది. ఆహార పదార్థాలు తగ్గుముఖం పట్టడం, ముఖ్యంగా కూరగాయలు చౌక కావడం వల్లనే రిటైల్ ధరల సూచీ తగ్గుముఖం పట్టిందని కేంద్రం తాజాగా వెల్లడించింది. ఆహార పదార్థాల ధరల సూచీ 9.04 శాతానికి తగ్గింది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 8.70 శాతంతో పోలిస్తే పెరగగా, అక్టోబర్‌లో నమోదైన 10.87 శాతంతో పోలిస్తే భారీగా తగ్గింది.

# రిటైల్ ద్రవ్యోల్బణంలో కాసింత రిలీఫ్

## ఆహార ఉత్పత్తుల ధరల తగ్గుదల ఎఫెక్ట్



అక్టోబర్ నెలతో పోలిస్తే నవంబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం కాస్త రిలీఫ్ ఇచ్చింది. అక్టోబర్‌లో 6.21 శాతంగా ఉన్న చిల్లర ద్రవ్యోల్బణం.. నవంబర్ నెలలో 5.48 శాతానికి దిగి వచ్చింది. ఆహార వస్తువులు, ప్రధానంగా కూరగాయల ధరలు తగ్గడం వల్లే నవంబర్ రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గిందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (ఎన్‌ఎస్‌ఓ) విడుదల చేసిన వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) పేర్కొంది. అక్టోబర్ నెలలో ఉన్న 10.87 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం.. నవంబర్‌లో 9.04 శాతానికి దిగి వచ్చింది. గతేడాది నవంబర్ నెలలో 8.70 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం నమోదైంది. కూరగాయలు, పప్పులు-పప్పు అనుబంధ ఉత్పత్తులు, చక్కెర, ఫలాలు, కోడిగుడ్లు, పాలు-పాల ఉత్పత్తులు, మసాలా దినుసులు, కమ్యూనికేషన్స్, రవాణా, పర్సనల్ కేర్ వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని ఎన్‌ఎస్‌ఓ తెలిపింది. గత జూలై-ఆగస్టుల్లో 3.6 శాతంగా ఉన్న రిటైల్ ద్రవ్యోల్బణం.. సెప్టెంబర్ నెలలో 5.5, అక్టోబర్ కల్లా 6.2 శాతానికి చేరుకున్నది. గతేడాది సెప్టెంబర్ ద్రవ్యోల్బణం కంటే 2024 అక్టోబర్ ద్రవ్యోల్బణం చాలా ఎక్కువ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4.8 నుంచి 4.5 శాతానికి తగ్గుతుందని గత వారం ఆర్బీఐ అంచనా వేసింది. అయితే డిసెంబర్ త్రైమాసికంలో ఆహార వస్తువుల ధరలు పెరగకుండా ఉండాలంటే ఆహార వస్తువులపై ధరల ఒత్తిళ్లను నియంత్రించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఒకే ఒక్కడు సంపదలో ఎలాన్ మస్క్ అరుదైన ఘనత

**ఈ ఘనతను సాధించిన తొలి వ్యక్తిగా టెస్లా సారథి రికార్డు**

**మస్క్ సంపద 400 బిలియన్ డాలర్లపైనే**

**బ్లూంబర్గ్ తాజా నివేదిక**

**బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ జాబితా**

**165 బిలియన్ డాలర్ల సంపదతో 7వ స్థానంలో బిల్‌గేట్స్**

**144 బిలియన్ డాలర్లతో వారెన్ బఫెట్‌కు 10వ స్థానం**

**టాప్-10 ప్రపంచ సంపన్నులలో 8మంది టెక్నాలజీ ఇండస్ట్రీకి చెందినవారే**

**భారత్ నుంచి ముకేశ్ అంబానీకి 17వ స్థానం, గౌతమ్ అదానీకి 19వ స్థానం**

**టాప్-50లో నలుగురు భారతీయులకు చోటు**

**10.1 బిలియన్ డాలర్లతో తెలుగు వ్యాపారవేత్త మురళీ దివీ**



అమెరికా బహుళజాతి ఆటోమోటివ్ దిగ్గజ సంస్థ టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ పేరిట నయా రికార్డు నమోదైంది. ఇప్పటికే ప్రపంచ కుబేరుడిగా విరాజిల్లుతున్న మస్క్.. ఓ అరుదైన ఘనతను సాధించారు. మస్క్ సంపద ఏకంగా 400 బిలియన్ డాలర్ల మార్కును దాటేసింది మరి. ఇప్పటిదాకా ఈ మైలురాయిని ఎవరూ అధిగమించలేదు. దీంతో ఈ రికార్డును సొంతం చేసుకున్న తొలి వ్యక్తిగా మస్క్ నిలిచారు. బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ తాజా వివరాల ప్రకారం మస్క్ సంపద విలువ 447 బిలియన్ డాలర్లకు చేరింది.

**ట్రంప్‌తో కిక్కు...**

ఇటీవలి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన దగ్గర్నుంచి మస్క్ సంపద క్రమేణా పెరుగుతూపోతూనే ఉన్నది. ఎన్నికల్లో ట్రంప్ కోసం మస్క్ పనిచేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ట్రంప్ గెలుపు.. స్టాక్ మార్కెట్లలో మస్క్‌కు చెందిన కంపెనీల షేర్లకు విపరీతమైన ఊపును తెచ్చిపెట్టింది. ఇక టెస్లా, స్పేస్‌ఎక్స్ షేర్లలో ర్యాలీ మస్క్ సంపదను అంతకంతకూ పెంచేస్తున్నాయి. పెరిగిన డిమాండ్ నడుమ ఈ షేర్లను ఇన్వెస్టర్లు ఎగబడిమరీ కొనేస్తున్నారు. మస్క్ తన ప్రైవేట్ అంతరిక్ష అన్వేషణ సంస్థ స్పేస్‌ఎక్స్ షేర్లతో 50 బిలియన్ డాలర్ల సంపదను పెంచుకోగలిగారు. దీనంతటికీ ఇన్‌సైడర్ షేర్ సేల్ కారణమంటున్నారు. ప్రస్తుతం షేర్ ధర 135 డాలర్లదాకా ఉన్నది. ఇంకోవైపు టెస్లా షేర్ల విలువ ఆల్‌టైమ్ హైని తాకింది. ఒక్కో షేర్ 425 డాలర్లు పలుకుతున్నది.

**రెండు రోజుల్లోనే..**

గత నెల రోజుల్లో దాదాపు 136 బిలియన్ డాలర్లు మస్క్ సంపద పెరగగా.. కేవలం రెండు రోజుల్లోనే 58 బిలియన్ డాలర్లు పుంజుకోవడం గమనార్హం. మంగళవారం నాటికి ప్రపంచ కుబేరుల జాబితాలో రెండో స్థానంలో ఉన్న జెఫ్ బెజోస్‌కు, మస్క్‌కు మధ్య సంపదలో తేడా 140 బిలియన్ డాలర్లే. కానీ గురువారం ఇది 198 బిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రస్తుతం అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ సంపద విలువ 249 బిలియన్ డాలర్లుగా ఉన్నది. ఇక తాజా జాబితా ప్రకారం టాప్-5లో నలుగురు అమెరికన్లే. ఒక్కరే ఫ్రాన్స్ (బెర్నార్డ్ ఆర్నాల్ట్)కు చెందినవారున్నారు. కాగా, గురువారం నాటికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్-500 శ్రీమంతులతో ఈ జాబితాను బ్లూంబర్గ్ ఇచ్చింది. ఇందులో 26మంది భారతీయులున్నారు.

# భారత్ మార్కెట్లోకి వివో ప్రీమియం ఫోన్లు

## వివో ఎక్స్200 ప్రో, వివో ఎక్స్200 ఇవీ డిటెయిల్స్




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో ఎక్స్200 (%200), వివో ఎక్స్200 ప్రో ఫోన్లను గురువారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. వివో ఎక్స్ 200ప్రో ఫోన్‌లో వీ3ం ఇమాజిన్ చిప్‌తోపాటు రెండు ఫోన్లలోనూ ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. వివో ఎక్స్200 ఫోన్ లో 5800 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, వివో ఎక్స్200 ప్రో ఫోన్ లో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. గత అక్టోబర్ నెలలో చైనా మార్కెట్లో ఈ ఫోన్ ఆవిష్కరించారు. వివో ఎక్స్200 ప్రో ఫోన్ 16 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.94,999 పలుకుతుంది. కాస్మోస్ బ్లాక్, టైటానియం గ్రే రంగుల్లో లభిస్తుందీ ఫోన్. వివో ఎక్స్200 ఫోన్ 16 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.65,999, 16 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.71,999 పలుకుతుంది. కాస్మోస్ బ్లాక్, నేచురల్ గ్రీన్ కలర్ షేడ్స్‌లో లభిస్తుంది. ప్రస్తుతం రెండు ఫోన్లు ప్రీ బుకింగ్ చేసుకోవచ్చు. ఈ నెల 19 నుంచి సేల్స్ ప్రారంభం అవుతాయి. తొమ్మిది నెలల వరకూ నో-కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ ఉంటది. రూ.9,500 వరకూ ఇన్ స్టంట్ డిస్కౌంట్, రూ.9,500 ఎక్స్చేంజ్ బోనస్ పొందొచ్చు. ఏడాది వారంటీ పెంచుకోవచ్చు. వివో ఎక్స్200, వివో ఎక్స్200 ప్రో పోన్లు ఆండ్రాయిడ్ 15 బేస్డ్ ఫన్ టచ్ ఓఎస్ 15 వర్షన్ పై పని చేస్తాయి. వివో ఎక్స్200 ప్రో ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.78 అంగుళాల 1.5 కే రిజొల్యూషన్ (1,260ఐ2,800 పిక్సెల్స్) ఎల్టీపీఓ అమోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. ఇక వివో ఎక్స్200 ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.67 అంగుళాల 1.5 కే రిజొల్యూషన్ (1280ఐ2800 పిక్సెల్స్) అమోలెడ్ 8టీ ఎల్టీపీఎస్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. రెండు ఫోన్లూ 4,500 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటాయి. వివో ఎక్స్200 సిరీస్ ఫోన్లు మీడియాటెక్ డైమెన్సిటీ9400 ప్రాసెసర్, జీస్ బ్రాండెడ్ ట్రిపుల్ రేర్ కెమెరాలు ఉంటాయి. వివో ఎక్స్200 ప్రో ఫోన్ 50-మెగా పిక్సెల్ సోనీ ఎల్వైటీ-818 సెన్సర్ విత్ ఓఐఎస్ సపోర్ట్, 50-మెగా పిక్సెల్ వైడ్ యాంగిల్ కెమెరా విత్ ఆటో ఫోకస్, 200-మెగా పిక్సెల్ టెలిఫోటో ఐసో సెల్ హెచ్పీ9 సెన్సర్ విత్ ఓఐఎస్ సపోర్ట్ అండ్ 3.7 ఎక్స్ ఆప్టికల్ జూమ్ ఉంటాయి. ఇందులో వీ3ం ఇమేజింగ్ చిప్ ఉంటుంది. వివో ఎక్స్200 ఫోన్ 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్921 1/1.56అంగుళాల సెన్సర్ విత్ ఓఐఎస్ సపోర్ట్, 50-మెగా పిక్సెల్ జేఎన్1 సెన్సర్, 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్882 టెలిఫోటో సెన్సర్ విత్ 3ఎక్స్ ఆప్టికల్ జూమ్ ఫోన్లు ఉంటాయి. రెంటిలోనూ సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32 మెగా పిక్సెల్ కెమెరా ఉంటాయి. 5జీ, వై-ఫై, బ్లూటూత్ 5.4, ఎన్ఎఫ్‌సీ, జీపీఎస్, బైదూ, గ్లోనాస్, క్యూజడ్ఎస్ఎస్, నేవిల్ సీ, ఏ-జీపీఎస్, ఓటీజీ, యూఎస్బీ టైప్ సీ-పోర్ట్ కనెక్టివిటీ ఉంటుంది. యాక్సెలరో మీటర్, అంబియెంట్ లైట్ సెన్సర్, కలర్ టెంపరేచర్ సెన్సర్, ప్రాగ్జిమిటీ సెన్సర్, ఈ-కంపాస్, ఫ్లిక్కర్ సెన్సర్, గైరో స్కోప్, లాటర్ ఫోకస్ సెన్సర్, ఇన్‌ఫ్రా రెడ్ బ్లాస్టర్ ఉంటాయి. అథంటికేషన్ కోసం రెండు ఫోన్లలోనూ ఇన్ డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటది. వివో ఎక్స్200 ప్రో ఫోన్ 90వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్, 30 వాట్ల వైర్ లెస్ చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, వివో ఎక్స్200 ఫోన్ 90 వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5800 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటాయి.

# కేవలం రూ.50 పెట్టుబడితో చేతికి రూ.35 లక్షలు అద్భుతమైన ప్లాన్!



ప్రజలు తమ డబ్బును సురక్షితమైన, మెరుగైన రాబడి పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. పోస్ట్ ఆఫీస్ అటువంటి పథకం గ్రామ సురక్ష యోజన. ఈ పథకంలో మీరు రోజుకు కేవలం.. ఇండియా పోస్ట్ ఆఫీస్ అనేక రకాల పొదుపు పథకాలను నిర్వహిస్తోంది. పోస్టాఫీసు పథకాల్లో పెట్టుబడి పెట్టి లక్షలాది మంది మంచి రాబడులు పొందుతున్నారు. అందుకే ప్రజలు పోస్టాఫీసు పథకాల్లో డబ్బును పెట్టుబడి పెడతారు. పోస్టాఫీసులో డబ్బు పెట్టుబడి పెట్టడం రిస్క్ ఫ్రీగా పరిగణిస్తారు.

ఇండియా పోస్ట్ ఆఫీస్ అనేక రకాల పొదుపు పథకాలను నిర్వహిస్తోంది. పోస్టాఫీసు పథకాల్లో పెట్టుబడి పెట్టి లక్షలాది మంది మంచి రాబడులు పొందుతున్నారు. అందుకే ప్రజలు పోస్టాఫీసు పథకాల్లో డబ్బును పెట్టుబడి పెడతారు. పోస్టాఫీసులో డబ్బు పెట్టుబడి పెట్టడం రిస్క్ ఫ్రీగా పరిగణిస్తారు.

**1 / 5**

ప్రజలు తమ డబ్బును సురక్షితమైన, మెరుగైన రాబడి పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. పోస్ట్ ఆఫీస్ అటువంటి పథకం గ్రామ సురక్ష యోజన. ఈ పథకంలో మీరు రోజుకు కేవలం రూ. 50 ఆదా చేయడం ద్వారా రూ. 35 లక్షల రాబడిని పొందవచ్చు. ప్రజలు తమ డబ్బును సురక్షితమైన, మెరుగైన రాబడి పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. పోస్ట్ ఆఫీస్ అటువంటి పథకం గ్రామ సురక్ష యోజన. ఈ పథకంలో మీరు రోజుకు కేవలం రూ. 50 ఆదా చేయడం ద్వారా రూ. 35 లక్షల రాబడిని పొందవచ్చు.

**2 / 5**

గ్రామ్ సురక్ష యోజన గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకంలో ఒక భాగం. ఈ బీమా పాలసీ దేశంలోని గ్రామీణ ప్రజల కోసం 1995 సంవత్సరంలో ప్రారంభించారు. గ్రామ్ సురక్ష యోజన గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకంలో ఒక భాగం. ఈ బీమా పాలసీ దేశంలోని గ్రామీణ ప్రజల కోసం 1995 సంవత్సరంలో ప్రారంభించారు.

**3 / 5**

గ్రామ సురక్ష యోజనలో 19 నుండి 55 సంవత్సరాల మధ్య ఉన్నవారు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకంలో 10 వేల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ప్రీమియం చెల్లించడానికి అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. గ్రామ సురక్ష యోజనలో 19 నుండి 55 సంవత్సరాల మధ్య ఉన్నవారు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకంలో 10 వేల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ప్రీమియం చెల్లించడానికి అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయి.

**4 / 5**

మీరు ప్రీమియంను నెలవారీ, త్రైమాసికం, అర్ధ సంవత్సరం, వార్షికంగా చెల్లించవచ్చు. గ్రామ సురక్ష యోజన గురించి అందించిన సమాచారం ప్రకారం, ఈ పథకంలో ఒక వ్యక్తి నెలకు రూ. 1,515 అంటే రోజుకు కేవలం రూ. 50 పెట్టుబడి పెడితే, అతను రూ. 35 లక్షల వరకు పొందవచ్చు. మీరు 19 సంవత్సరాల వయస్సులో గ్రామ సురక్ష యోజనను కొనుగోలు చేస్తే, 60 సంవత్సరాల వయస్సు వరకు పెట్టుబడి పెట్టడం వలన మీకు 34.60 లక్షల రాబడి లభిస్తుంది. మీరు ప్రీమియంను నెలవారీ,









త్రైమాసికం, అర్ధ సంవత్సరం, వార్షికంగా చెల్లించవచ్చు. గ్రామ సురక్ష యోజన గురించి అందించిన సమాచారం ప్రకారం, ఈ పథకంలో ఒక వ్యక్తి నెలకు రూ. 1,515 అంటే రోజుకు కేవలం రూ. 50 పెట్టుబడి పెడితే, అతను రూ. 35 లక్షల వరకు పొందవచ్చు. మీరు 19 సంవత్సరాల వయస్సులో గ్రామ సురక్ష యోజనను కొనుగోలు చేస్తే, 60 సంవత్సరాల వయస్సు వరకు పెట్టుబడి పెట్టడం వలన మీకు 34.60 లక్షల రాబడి లభిస్తుంది.

శ్రీచక్ర







# మొన్న త్రిష.. నేడు నయనతార.. హీరోయిన్స్ ఇళ్లకు బాంబు బెదిరింపులు!

గత కొన్ని రోజుల క్రితం హీరో విజయ్ దళపతి ఇంటిపై బాంబు బెదిరింపులు రాగా.. ఇటీవల ప్రముఖ హీరోయిన్ త్రిష కృష్ణన్ ఇంటిపై కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి సినీ సెలబ్రిటీలకు బాంబు బెదిరింపులు అత్యంత సంచలనంగా మారింది. గత కొన్ని రోజుల క్రితం హీరో విజయ్ దళపతి ఇంటిపై బాంబు బెదిరింపులు రాగా.. ఇటీవల ప్రముఖ హీరోయిన్ త్రిష కృష్ణన్ ఇంటిపై కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. ఇప్పుడు నయనతార ఇంటికి కూడా బాంబు బెదిరింపులు వచ్చినట్లు తెలుస్తోంది. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.. తాజాగా నయనతార నివాసంలో పేలుడు పరికరం ఉందని హెచ్చరిస్తూ.. చెన్నైలోని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయానికి ఒక ఈమెయిల్ వెళ్లిందట. దీంతో అప్రమత్తమైన తేనాంపేట్ పోలీసులు వెంటనే చర్యలు తీసుకొని.. నయనతార నివాసంలో సమగ్ర తనిఖీ నిర్వహించారు. అయితే వారి పరిశోధనలో అక్కడ ఎటువంటి పేలుడు పరికరాలు లభించలేదని, ఇది కేవలం ఫేక్ బెదిరింపు అంటూ పోలీసులు స్పష్టం చేశారు. ఒకే ప్లేస్ లో ఇద్దరు స్టార్ హీరోస్.. ఎక్కడ, ఎందుకో తెలుసా? ఇదిలా ఉండగా.. చెన్నైలోని వీనస్ కాలనీలో నయనతార ఇంటికి తాళం వేసింది. కారణం ప్రస్తుతం ఆమె షూటింగ్ నిమిత్తం తమిళనాడు వెలుపలే ఉన్నారు. ప్రస్తుతం ఆమె నివాసంలో కేవలం భద్రత సిబ్బంది మాత్రమే ఉంటున్నారు. వీనస్ కాలనీలోని నయనతార ఇల్లు 7, 000 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన ఒక విలాసవంతమైన బంగ్లా.. ఇది స్టూడియోగా కూడా ఉపయోగపడుతుంది. వివాహం అనంతరం ఈ ఇంటిని అత్యంత సుందరంగా నిర్మించుకుంది నయనతార. ఇప్పుడు ఆ ఇంటికి బెదిరింపు కాల్స్ రావడంతో అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేయగా.. ఇది నకిలీ బెదిరింపులు అంటూ పోలీసులు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ విషయం తెలిసి అటు నయనతార.. విఘ్నేష్ శివన్ తో పాటు ఇటు అభిమానులు కూడాఊపిరి పీల్చుకుంటున్నారు. విజయ్‌కి శ్రుతి హాసన్ పంచ్? ఇకపోతే గత వారం రోజులుగా కనీసం 10 ప్రదేశాలను పేర్కొంటూ దుండగులు పంపిన బాంబు బెదిరింపులు, చెన్నై పోలీసులను ఒక్కసారిగా గందరగోళానికి గురిచేసాయి. విజయ్, త్రిష , శేఖర్ నివాసాలతో పాటు సీఎం స్టాలిన్ నివాసం అలాగే గవర్నర్ నివాసం పై కూడా ఇలా నకిలీ బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో అలర్ట్ అయిన అధికారులు బాంబు డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ బృందాలు వెంటనే విస్తృత తనిఖీల కోసం రంగంలోకి దిగగా.. అక్కడ ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. కోలీవుడ్ కంటే టాలీవుడ్ లోనే డిమాండ్ ఎక్కువా? నయనతార విషయానికి వస్తే.. ప్రస్తుతం వరుస సినిమా షూటింగ్ లతో బిజీగా ఉన్న నయనతార.. మెగాస్టార్ చిరంజీవితో కలిసి 'మన శంకర్ వరప్రసాద్ గారు' సినిమా షూటింగ్లో బిజీగా ఉంది. అలాగే 'మూకుత్తి అమ్మన్ 2' సినిమా షూటింగ్లో కూడా బిజీగా ఉంది. ఈ సినిమాకి సుందర్ సీ దర్శకత్వం వహిస్తూ ఉండగా.. సుమారుగా వందకోట్ల బడ్జెట్ తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా యష్ హీరోగా నటిస్తున్న టాక్సిక్ లో కూడా ఆయనకు సోదరిగా నటిస్తోంది. అంతేకాదు మమ్ముట్టి, మోహన్ లాల్, ఫహద్ ఫాజిల్ కాంబినేషన్ లో వస్తున్న మలయాళ చిత్రం పేట్రియాట్ లో కూడా నయనతార నటిస్తున్నారు. ఇలా వరుస సినిమాల షెడ్యూల్ బిజీ కారణంగా ఆమె ఇంటి వెలుపలే ఉన్నారు. ఇలాంటి సమయంలోనే నయనతార ఇంటికి బాంబు బెదిరింపులు రావడం వైరల్ గా మారుతోంది. ఏది ఏమైనా మొన్న త్రిష.. నేడు నయనతార ఇలా హీరోయిన్స్ ను టార్గెట్ చేస్తూ బాంబు బెదిరింపు కాల్స్ రావడం పలు అనుమానాలకు తెరలేపింది.

# కోలీవుడ్ లో 'క'కు నో థియేటర్స్.. అబ్బవరం మరోసారి ఇలా..



టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోస్ లిస్ట్ లో కచ్చితంగా ఉండే కిరణ్ అబ్బవరం.. గత ఏడాది క మూవీతో సూపర్ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందిన ఆ సినిమాతో ఒక్కసారిగా తన రూట్ ను మార్చారు. వరుస చిత్రాలు లైన్ లో పెట్టారు. అనేక సినిమాల్లో నటిస్తూ బిజీ బిజీగా కూడా గడుపుతున్నారు. అయితే క మూవీ ప్రమోషన్స్ లో తమిళనాడులో తన సినిమాకు థియేటర్స్ ఇవ్వలేదని అప్పుడు చెప్పిన సంగతి విదితమే. తమిళనాడులో అసలు తెలుగు షోలు వేయడానికి స్క్రీన్లు ఇవ్వలేదని తెలిపారు. వాళ్లు ఎలాంటి మొహమాటం లేకుండా మన హీరోలకు థియేటర్లు ఇవ్వలేదని అన్నారు. కానీ తెలుగులో కోలీవుడ్ మూవీలు రిలీజ్ అవుతున్నాయి. ఒకే ప్లేస్ లో ఇద్దరు స్టార్ హీరోస్.. ఎక్కడ, ఎందుకో తెలుసా? విడుదలవ్వడమే కాదు.. పెద్ద సంఖ్యలో థియేటర్స్ అందుకుంటున్నాయి. ఇప్పుడు ఆ విషయంపై మరోసారి మాట్లాడారు కిరణ్ అబ్బవరం. ఓ ఇంటర్వ్యూలో ప్రదీప్ రంగనాథన్ లాంటి తమిళ నటుడికి తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లు దొరుకుతున్నాయని ఎగ్జాంపుల్ గా చెప్పారు. ఆయన నటించిన సినిమాలకు ఫుల్ గా దొరుకుతున్నాయని అన్నారు. కానీ తాను నటించిన సినిమాను తమిళనాడులో రిలీజ్ చేయాలంటే మాత్రం థియేటర్లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అది తనకు బాగా తెలుసని అన్నారు. ఎందుకంటే తాను క సినిమాను రిలీజ్ చేయాలని అనుకున్నప్పుడు, వాళ్ళు వేరే హీరోస్ కు థియేటర్స్ లేవని ఓపెన్ గా చెప్పినట్లు తెలిపారు. ఇప్పుడు ఆయన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి. విజయ్‌కి శ్రుతి హాసన్ పంచ్? దీంతో పలువురు నెటిజన్లు రెస్పాండ్ అవుతున్నారు. కిరణ్ అబ్బవరం వ్యాఖ్యలకు మద్దతుగా నిలుస్తున్నారు. ఆయన చెప్పింది నిజం లాగా అనిపిస్తుందని అంటున్నారు. దీనిపై టాలీవుడ్ పెద్దలు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు. తెలుగు వాళ్ళు అన్ని భాషల హీరోలను ఆదరిస్తున్నారని, కానీ మన హీరోలకు ఇప్పుడు ఆ విషయంపై మరోసారి మాట్లాడారు కిరణ్ అబ్బవరం. ఓ ఇంటర్వ్యూలో ప్రదీప్ రంగనాథన్ లాంటి తమిళ నటుడికి తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లు దొరుకుతున్నాయని ఎగ్జాంపుల్ గా చెప్పారు. ఆయన నటించిన సినిమాలకు ఫుల్ గా దొరుకుతున్నాయని అన్నారు. కానీ తాను నటించిన సినిమాను తమిళనాడులో రిలీజ్ చేయాలంటే మాత్రం థియేటర్లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అది తనకు బాగా తెలుసని అన్నారు. ఎందుకంటే తాను క సినిమాను రిలీజ్ చేయాలని అనుకున్నప్పుడు, వాళ్ళు వేరే హీరోస్ కు థియేటర్స్ లేవని ఓపెన్ గా చెప్పినట్లు తెలిపారు. ఇప్పుడు ఆయన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి. ఇప్పుడు కే- ర్యాంప్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఆ సినిమా దీపావళి కానుకగా అక్టోబర్ 18వ తేదీ థియేటర్స్ లో రిలీజ్ కానుంది. జైన్స్ నాని తెరకెక్కించిన ఆ సినిమాను రాజేష్ దండ, శివ బొమ్మకు నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమాపై ఆడియన్స్ లో మంచి అంచనాలు నెలకొన్నాయి.

# విజయ్‌కి శ్రుతి హాసన్ పంచ్?




ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో 'తమిళ వెట్రి కళగం' అనే కొత్త పార్టీ పెట్టి రాజకీయాల్లోకి అరంగేట్రం చేశాడు తమిళ టాప్ స్టార్ విజయ్. కానీ ఆయనకు ఆదిలోనే హంసపాదు ఎదురైంది. ఉత్సాహంగా రాజకీయ సభలు, ర్యాలీలు నిర్వహిస్తున్న వేళ.. కరూర్ అనే ప్రాంతంలో ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకుని నలభై మంది దాకా ప్రాణాలు కోల్పోవడంతో విజయ్ తీవ్ర ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొన్నాడు. ఈ విషయంలో విజయ్‌నే కొంతమంది తప్పుబడుతుండగా.. ఇందులో ప్రభుత్వ వైఫల్యం, కుట్ర కోణం గురించి కూడా రకరకాల ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇండస్ట్రీ జనాల్లో అయితే ఎక్కువమంది విజయ్‌కి అనుకూలంగానే ఉన్నారు. ఇలాంటి టైంలో లోకనాయకుడు కమల్ హాసన్ తనయురాలు, హీరోయిన్ శ్రుతి హాసన్.. పెట్టిన ఇన్‌స్టా పోస్టు చర్చనీయాంశంగా మారింది. ఒకే ప్లేస్ లో ఇద్దరు స్టార్ హీరోస్.. ఎక్కడ, ఎందుకో తెలుసా? రక్తం పులుముకుని ఉన్న తెర మీద "ఒక జోకర్ జోకర్ లాగే ప్రవర్తించినపుడు అతణ్ని నిందించకండి. సర్కస్‌కు వెళ్లినందుకు మిమ్మల్ని మీరు నిందించుకోండి" అని రాసి ఉన్న కొటేషన్‌ను శ్రుతి తాజాగా ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పోస్టు చేసింది. అంతే కాక "నిజమైన పదాలు ఎప్పుడూ బయటికి మాట్లాడం' అనే కామెంట్‌ను కూడా అందులో జోడించింది. శ్రుతి ఏ ఉద్దేశంతో ఈ పోస్టు పెట్టిందో కానీ.. దీన్ని విజయ్‌కి రిలేట్ చేసి కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు. విజయ్‌ని జోకర్ అని శ్రుతి అభివర్ణించిందని.. అతడి సభను సర్కస్‌గా పేర్కొందని.. ఆ సభకు వెళ్లడమే జనం తప్పు అన్నది ఆమె ఉద్దేశమని నెటిజన్లు సూత్రీకరిస్తున్నారు. ఐతే శ్రుతి మామూలుగా అంత హార్ష్ కామెంట్స్ చేసే రకం కాదు. వివాదాల జోలికి వెళ్లదు. తన తండ్రి కమల్ హాసన్ రాజకీయాల్లో ఉన్నా లేనట్లు ఉన్నారు. ఐతే ఆయన ప్రస్తుతం అధికారంలోకి ఉన్న డీఎంకేకు మద్దతుగా నిలుస్తుండడంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్న విజయ్‌కి శ్రుతి కౌంటర్ ఇచ్చిందేమో అనే జనాలు అర్థం చేసుకుంటున్నారు. కానీ ఇందులో ఎంత వరకు నిజం ఉందో శ్రుతికే తెలియాలి. ఈ పోస్టు వివాదాస్పదం అయిన నేపథ్యంలో ఆమె వివరణ ఇస్తుందేమో చూడాలి.

# చిరు న్యూ లుక్.. బరువు తగ్గారా?





టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి లేటెస్ట్ ఫోటో షూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారిన విషయం తెలిసిందే. రోజురోజుకు మరింత యంగ్ గా మారిపోతున్న చిరు.. తాజాగా కొత్త ఫోటో షూట్ తో మరోసారి వార్తల్లో నిలిచారు. బ్లాక్ అండ్ బ్లాక్ అవుట్ ఫిట్ తో మెగాస్టార్.. వింటేజ్ డేస్ ను గుర్తుకు తెచ్చారని చెప్పాలి. బ్లాక్ గ్లాసెస్ ధరించిన చిరు.. సూట్, బూట్ తో అందరినీ ఆకట్టుకున్నారు. మరో పిక్ లో క్రీమ్ కలర్ అండ్ రెడ్ కలర్ అవుట్ ఫిట్ తో ఒక్కసారిగా షాక్ ఇచ్చారు. తన హెయిర్ స్టైల్ ను కంప్లీట్ గా మార్చిన ఆయన.. తన స్వాగ్ తో మెప్పింటారు. క్లాసీ లుక్ కు మెగా ఫ్లేవర్ యాడ్ చేసి అదరగొట్టారు. 70స్ లో 30స్ యువకుడిగా కనిపిస్తూ ఫీస్ట్ ఇచ్చారని చెప్పాలి. ఒకే ప్లేస్ లో ఇద్దరు స్టార్ హీరోస్.. ఎక్కడ, ఎందుకో తెలుసా? దీంతో చిరు కొత్త ఫోటో షూట్ పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అందరినీ ఆకట్టుకుని సందడి చేస్తున్నాయి. అదే సమయంలో కొత్త చర్చకు కూడా దారి తీశాయి. 70 ఏళ్ల ఏజ్ లో చిరు.. కొత్త దశకు సిద్ధంగా ఉన్నారనే సందేశాన్ని పంపుతున్నట్లు అనిపిస్తోంది. అయితే ఇప్పుడు చిరంజీవి బరువు తగినట్లు కూడా అనిపిస్తోంది. సెకెండ్ ఇన్నింగ్స్ లో వరుస సినిమాలతో దూసుకుపోతున్న చిరు.. ఇప్పుడు రోల్స్ డిమాండ్ కోసం వెయిట్ తగ్గినట్టు ఉన్నారని అనేక మంది సినీ ప్రియులు కామెంట్లు పెడుతున్నారు. వరుసగా వర్కౌట్స్ తో ఫిట్ గా కనిపిస్తున్నారని అంటున్నారు. తన స్వాగ్ తో ఇప్పటికీ ఆడియన్స్ ను అలరించాలనే ఉద్దేశంతో ఉన్నారని చెబుతున్నారు. విజయ్‌కి శ్రుతి హాసన్ పంచ్? అయితే చిరంజీవి.. త్వరలో మన శంకర వరప్రసాద్ గారు మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా షూటింగ్ ఇప్పుడు చివరి దశలో ఉంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ మూవీ అప్డేట్స్ లో ఇప్పటికే చిరు.. ఎవర్ గ్రీన్ గా కనిపించారు. అదే సమయంలో వచ్చే ఏడాది సమ్మర్ లో విశ్వంభర మూవీతో సందడి చేయనున్నారు. సోషియో ఫాంటసీ డ్రామాగా బింబిసార ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి కాగా.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఆలస్యమవడం వల్ల 2026 వేసవికి వాయిదా పడింది. అందులో కూడా చిరు వింటేజ్ లుక్ లో కనిపించనున్నట్టు తెలుస్తోంది. మరి తన అప్ కమింగ్ మూవీస్ లో మెగాస్టార్.. ఫ్యాన్స్ కు మంచి ఫీస్ట్ ఇచ్చేలా మాత్రం ఉన్నారు.

Printed and Published and Owned by Dr. K. HARINATHA REDDY on behalf of Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool 518004, Kurnool Dist., Andhra Pradesh, Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940, e-mail: sreechakratelugu@gmail.com